# తెలుగురాష్ట్రం

తెలుగు దినపత్రిక

APTEL/2016/66202

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 32 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | సోమవారం 24 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 32 24-03-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-








## రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు: సీఎం

అమరావతి మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు సీఎం చంద్రబాబు అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా.. అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంట నష్టంపై సమీక్ష చేశారు. మొత్తం 1,364 మంది రైతులకు చెందిన 1,670 హెక్టార్లలో హార్టికల్చర్ పంటలకు నష్టం జరిగినట్లు గుర్తించామని తెలిపారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# మళ్లీ బర్డ్ ఫ్లూ కలకలం

హైదరాబాద్ మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



తెలంగాణలో మళ్లీ బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. దాదాపు నెల రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లకు సోకిందన్న సమాచారంతో సరిహద్దులో నిఘా పెట్టి తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది. తాజాగా నల్గొండ జిల్లాలో కోళ్ల ఫామ్‌లలో కోళ్లకు బర్డ్ ఫ్లూ పాజిటివ్ నిర్ధారణ కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ శివారులోని చిట్యాల మండలం గుండ్రాంపల్లి కోళ్ల ఫామ్‌లో సుమారు రెండు లక్షల కోళ్లను చంపి వాటిని నాలుగు అడుగుల లోతు గుంత తీసి జెసిబి సహాయంతో పూడ్చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కోళ్ల పామ్‌లలో పరీక్షలు నిర్వహించాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బర్డ్ ఫ్లూ ఉన్న కోళ్ల ఫామ్‌కు పది కిలోమీటర్ల పరిధిని రెడ్ జోన్‌గా పరిగణిస్తున్నామని, ఆ ప్రాంతాన్ని మూడు జోన్‌లుగా విభజించి పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. హైదరాబాద్ శివారులో బర్డ్ ఫ్లూ కలకలం రేపడంతో ఆదివారం నగరంలో చికెన్ విక్రయాలు భారీగా తగ్గాయి. చేపలు, మటన్‌కు గిరాకీ పెరిగింది.




## రుషికొండ బీచ్‌కు మళ్ళీ బ్లూఫాగ్ గుర్తింపు

విశాఖపట్నం మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖపట్నం రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు మరోసారి లభించింది. 2020లో తొలిసారిగా ఈ గుర్తింపును పొందిన రుషికొండ బీచ్, కొన్ని కారణాలతో ఇటీవల ఈ హెూదాను కోల్పోయింది. అయితే, పర్యాటక శాఖ సంబంధిత అధికారుల ప్రయత్నాల నేపథ్యంలో మళ్లీ బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పునరుద్ధరించబడింది. బ్లూ ఫ్లాగ్ గుర్తింపు అనేది డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఫ్ఈఈ) సంస్థ అందించే అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన బీచ్‌లకు ఇవ్వబడే ప్రతిష్ఠాత్మక గుర్తింపు. ఈ గుర్తింపు పొందాలంటే బీచ్‌లో శుభ్రత, భద్రత, నీటి నాణ్యత, పర్యావరణ పరిరక్షణ వంటి 33 ప్రమాణాలను

- తరువాయి 2లో..





## కొత్త డీజీపీ ఎంపికపై ప్రభుత్వం కసరత్తు

వెలగపూడి

అమరావతి మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పోలీస్ బాస్ ఎంపికపై కసరత్తు ప్రారంభించింది.. డీజీపీ ఎంపిక కోసం ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు కేంద్రానికి పంపింది ఏపీ ప్రభుత్వం.. సీనియర్ ఐపీఎస్


- తరువాయి 2లో..

# వడగండ్ల వర్షం..అపార నష్టం

- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో దెబ్బతిన్న ఉద్యానపంటలు
- నష్టాన్ని భరించలేక ఇద్దరు రైతుల ఆత్మహత్యాయత్నం
- సిఎం చంద్రబాబు ఆరా

అమరావతి మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాయలసీమలోని కడప, అనంతపురం, సత్యసాయి జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాలో శనివారం రాత్రి, ఆదివారం



## ఏపీలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు: మంత్రి నాదెండ్ల మనోహర్



**ధాన్యం కొనుగోళ్లలో చరిత్రాత్మక మైలురాయి చేరామన్న మంత్రి నాదెండ్ల మనోహర్**

**రూ.8003 కోట్ల మేర ధాన్యం కొనుగోలు చేయడం ఓ రికార్డు**

**ధాన్యం డబ్బులను 24 గంటల్లో జమ చేయడం మరో రికార్డని వెల్లడి**

అమరావతి మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో కూటమి ప్రభుత్వం చరిత్రాత్మక మైలురాయిని అందుకుందని ఆంధ్రప్రదేశ్ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా 22వ తేదీ ఉదయానికి రూ. 8,003 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశామని ఆయన తెలిపారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగించామని ఆయన

- తరువాయి 2లో..


## కొత్త డీజీపీ ఎంపికపై ప్రభుత్వం కసరత్తు

అమరావతి మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పోలీస్ బాస్ ఎంపికపై కసరత్తు ప్రారంభించింది.. డీజీపీ ఎంపిక కోసం ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు కేంద్రానికి పంపింది ఏపీ ప్రభుత్వం.. సీనియర్ ఐపీఎస్ అధికారులైన మాదిరెడ్డి ప్రతాప్.. రాజేంద్ర నాథ్‌రెడ్డి.. హరీష్ కుమార్ గుప్తా.. కుమార్ విశ్వజిత్.. సుబ్రహ్మణ్యం పేర్లు కేంద్రానికి పంపించింది ఏపీ సర్కార్.. అయితే, వీరిలో మూడు పేర్లు ఎంపిక చేసి తిరిగి ఏపీ ప్రభుత్వానికి పంపనుంది కేంద్రం.. ప్రస్తుతం ఏపీ ఇంఛార్జ్ డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా కొనసాగుతోన్న విషయం విదితమే.. డీజీపీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంఛార్జ్‌ల నుంచి పూర్తిస్థాయి డీజీపీ నియామాకానికి మొగ్గు చూపిన రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్సీ ద్వారా డీజీపీని ఎంపిక చేసి రెండేళ్లపాటు కొనసాగించాలని భావిస్తున్నట్టుగా తెలుస్తోంది.. అయితే, అందులో మెరిట్ ఆధారంగా హరీష్ కుమార్ గుప్తా పేరు ఉంటుందని, మరో రెండేళ్లపాటు ఆయనకు పోలీస్ బాస్ అవకాశం లభిస్తుందనే ప్రచారం సాగుతోంది..



## రజినిపై ఏసీబీ కేసు నమోదు



అమరావతి మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రజినిపై ఏసీబీ కేసు నమోదు ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వేడి తారస్థాయికి చేరింది. ఇటీవల మాజీ మంత్రి విడదల రజినిపై ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఆమె ఘాటుగా స్పందించారు. కూటమి ప్రభుత్వం తనపై కక్షసాధింపుకు పాల్పడుతోందని, నిరాధార ఆరోపణలతో కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు.ఇది నన్ను రాజకీయంగా అణచివేయడానికి జరుగుతున్న కుట్ర, అంటూ విరుచుకుపడ్డారు. బీసీ మహిళగా తాను ఎదుగుతుంటే, కొన్ని వర్గాలు తట్టుకోలేక కావాలని అక్రమ కేసులు పెడుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు నేను భయపడను. న్యాయపోరాటం చేసి నిజాన్ని బయటపెడతాను, అని స్పష్టం చేశారు.2022 సెప్టెంబర్‌లో పల్నాడు జిల్లాలోని యడ్లపాడు మండలంలో ఉన్న లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి రూ.2.20 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో విడదల రజినిపై అవినీతి నిరోధక శాఖ (%ూజదీ%) కేసు నమోదు చేసింది.ఏసీబీ తనిఖీల పేరుతో రాజకీయ ఒత్తిళ్లకు దిగుతోంది," అంటూ ఆమె ఆరోపించారు. నిజానికి, ఏమీ చట్ట విరుద్ధంగా చేయలేదని, ప్రభుత్వ పెద్దలు కావాలని తనను లక్ష్యంగా చేసుకున్నారని వాదించారు.ఈ కేసుపై విడదల రజిని తేల్చిచెప్పిన సంగతి ఏమిటంటే %-% నా రాజకీయ జీవితాన్ని నాశనం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి. కానీ న్యాయపరంగా పోరాడి నా నిర్దోషిత్వాన్ని నిరూపిస్తాను, అని ధైర్యంగా ప్రకటించారు.ఇదే సమయంలో ఆమె పార్టీ శ్రేణులు, అనుచరులు కూడా ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. "ఈ కేసు రాజకీయం తప్ప, న్యాయం కాదు" అంటూ భగ్గుమంటున్నారు. ఏదైనా, ఈ వివాదం త్వరలో మరింత ముదురుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు!

## ఒకే గ్రామంలో 200మందికి పైగా క్యాన్సర్



అమరావతి మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కేన్సర్ మహమ్మారి విస్తరిస్తోంది.పచ్చటి పొలాలు, విలాసవంతమైన భవంతులు, నిత్యం వ్యవసాయంతో హాయిగా జీవిస్తున్న గ్రామస్తులు ఇప్పుడు తీవ్ర భయాందోళనలో ఉన్నారు.ఏడాదిలో 200 మంది కేన్సర్ బారినపడగా, 30 మంది మరణించారు.కాలుష్యమే ప్రధాన కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**16 వేల జనాభా**

16 వేల జనాభా ఉన్న ఈ గ్రామంలో కేన్సర్ వ్యాప్తికి అసలు కారణం ఏమిటో ఇప్పటికీ స్పష్టత లేదు. కేన్సర్‌తో పాటు కాలేయ సంబంధిత వ్యాధులు కూడా గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నాయి. ఈ విషయాన్ని ఇటీవల శాసనసభలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రస్తావించడంతో ప్రభుత్వం స్పందించింది. కేన్సర్ వ్యాధి విజృంభణను నియంత్రించేందుకు గ్రామంలో వైద్య బృందాలు శిబిరాలను నిర్వహించాయి. జిల్లా కలెక్టర్ ప్రశాంతి, డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు, కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఎస్పీఎం విభాగాధిపతి సుజాత ఆధ్వర్యంలో 93 మంది వైద్యసిబ్బంది 31 బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ వెళ్లి సమగ్ర వివరాలను సేకరిస్తున్నారు.

**స్క్రీనింగ్ పరీక్షలు**

సోమవారం కేన్సర్ అనుమానితులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. గతంలో ఎవరైనా ఆ కుటుంబంలో కేన్సర్ బారిన పడ్డారా? వారి ఆహారపు అలవాట్లు, జీవనశైలి వంటి వివరాలు సేకరించారు. ఆ గ్రామంలో ఎన్టీఆర్ వైద్యసేవ కింద 23 మంది కేన్సర్ రోగులు ఈ ఆర్థిక సంవత్సరంలో చికిత్స పొందినట్టు కలెక్టర్

- తరువాయి 2లో..




## టెన్త్ పరీక్ష కేంద్రంలో కాపీయింగ్ కి పాల్పడ్డ విద్యార్థులు ఐదుగురు డీబార్!

అమరావతి మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాలోనిఎచ్చెర్ల మండలం కుప్పిలి మోడల్ స్కూల్‌లో జరిగిన మాస్ కాపీయింగ్ ఘటన అందర్నీ ఉలిక్కిపడేలా చేసింది. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులకు చూసిరాతకు ఉపాధ్యాయులే సహకరించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఐఐఐటి (ట్రిపుల్ ఐటీ) సీట్ల కోసం విద్యార్థులకు నేరుగా మార్గదర్శనం చేస్తూ, ప్రశ్నల సమాధానాలను అందిస్తున్నట్లు తెలుస్తోంది.

**డిఈఓ ఫిర్యాదు**

మాస్ కాపీయింగ్ వ్యవహారం వెలుగులోకి రావడానికి ఓ విద్యార్థి ఫిర్యాదు కారణమైంది. విద్యార్థి డిఈఓ కృష్ణ చైతన్యకు ఫోన్ చేసి తాను మెరిట్ స్టూడెంట్‌నని తనకు ఐఐఐటీ లో సీటు సంపాదించాలన్న ఆశయం ఉందని కానీ పరీక్ష కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతుందని కావున తనకు ఐఐఐటి సీటు వస్తాదా రాదా అన్న అనుమానం కలుగుతుందని చెప్పాడట. సదరు విద్యార్థి ఫిర్యాదుకి

- తరువాయి 2లో..

# సంపాదకీయం

భయం నుంచే కోపం!

%మీుతీ 23,2025 05:55

ఖీుఎవఎశీశీఎ

జుఎుఱశ్రీ

ఔష్ట్రఘ్ఙరాూజూజూ

ఠ

ంవశ్రీవస్త్రతీుఎ

%కోపం, క్రోధం, ఆగ్రహం%శౌ% భయం-అన్నీ ఒక్కటే. కోపం తాటాకు మంటలా క్షణికం అయితే, క్రోధం చింతనిప్పులా తీవ్రతరం%శౌ% దీర్ఘకాలికం అని చెబుతారు. మనిషన్న తర్వాత కోపం సహజం. కానీ, అది క్రోధంగా మారకూడదు. ఈ క్రోధం ఎదుటివారిని ఎంతవరకూ కాలుస్తుందో తెలియదు కానీ, తనను మాత్రం తక్షణం కాలుస్తుంది. విచక్షణ కోల్పోయేలా చేస్తుంది. ఓ సింహం తన కంటబడిన కోతిని వెంటాడుతుంది. అది ప్రాణ భీతితో ఎత్తైన చెట్టు ఎక్కింది. కోతి తప్పించుకుందన్న అక్కసు, ఆక్రోశంతో ఊగిపోయిన సింహం%శౌ%పట్టలేని క్రోధంతో ఆ చెట్టును కూల్చేస్తుంది. అది కాస్తా తనమీదే పడటంతో%శౌ% ఆ చెట్టుకింద పడి సింహం చచ్చిపోతుంది. అందుకే 'తన కోపమే తన శత్రువు' అంటారు. 'విచక్షణా జ్యోతి%శౌ%కోపమనే సుడిగాలికి కొండెక్కుతుంది' అన్న అమెరికన్ తత్వవేత్త రాబర్ట్ ఇంగర్ సాల్ మాట అక్షర సత్యం. ఎర్రగా కాలిన నిప్పు కణికలను ఎవరిపైనైనా విసరాలనుకుంటే%శౌ%ముందు మన చెయ్యి కాలుతుందన్న విషయం మర్చిపోకూడదు. కోపం భయం మధ్య సంబంధం చాలా సంక్లిష్టమైనది%శౌ%సహజమైనది. అది లింగవివక్షనూ వదిలిపెట్టలేదు. తత్వవేత్త మార్తా నస్బామ్ 'యాంగర్ అండ్ ఫర్గివ్‌నెస్'లో రాసినట్లుగా%శౌ% 'మగ' అనే లేబుల్ వేయబడిన శిశువు ఏడుపు సాధారణంగా కోపంగా వున్నట్లు అర్థం చేసుకుంటారు. కానీ ఏడుస్తున్న ఆడపిల్ల 'భయం'తో ఏడుస్తున్నట్లుగా పరిగణించబడుతుంది. ఇక్కడ ఏడుస్తున్న చర్య ఒక్కటే. వివరణ మాత్రం లింగపరమైనది. కోపంగా వున్న స్త్రీ ఉన్మాదంగా వుంటుంది. ఆమెలో ఏదో తప్పు వుంది. అదే కోపంగా వున్న పురుషుడు వీరుడు. ఈ వివక్ష సమాజ దృక్కోణంలోనే కాదు, కోపం వ్యక్తీకరణలోనూ వేళ్లూనుకుంది.


కోపం, పగ, ద్వేషం%శౌ%వంటి వాటిని బలమైన అంశాలుగా సినిమాల్లో, కథలు, పురాణాల్లో చూస్తాం. అన్యాయాన్ని సరిచేయడం, న్యాయాన్ని పరిరక్షించడం ఒక భాగం. అయితే, పగ తీర్చుకోవడం అనేది ధైర్యానికి సూచిక అనుకుంటారుగానీ, వాస్తవానికది భయానికి ప్రతీక. తన సోదరికి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న రావణుడి ప్రయత్నం లంక నాశనానికి కారణమైంది. 'ప్రతి మనిషిలోనూ 160 రకాల భయాలుంటాయి' అంటాడు మనస్తత్వ శాస్త్ర పితామహుడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఏదోక విషయంలో అతిగా భయపడేవాళ్లే ఎక్కువ కోప్పడతారన్నది నిరూపితమైన అంశం. ఔరంగజేబు అప్పుడెప్పుడో ఏదో చేశాడని, ఇప్పుడు పగ తీర్చుకోవాలనుకోవడం, ఆతని సమాధి తవ్వేయాలనుకోవడం అంటే%శౌ% భయం వల్ల కాక మరేమిటి? దేశ జనాభాలో మైనారిటీగా వున్న ముస్లిం, మైనారిటీల పట్ల అంత భయం ఎందుకు? చేతగానితనాన్ని, అసమర్థతని కప్పిపుచ్చుకోడానికి ప్రజల దృష్టి మళ్లించడానికి భయంతో చేస్తున్న ఎదురుదాడి తప్ప మరోటి కాదు.

నెల్సన్ మండేలా తన జీవితమంతా నిర్బంధంలోనే గడిపారు. ఆయన బయటికి వచ్చిన తర్వాత దీనికి కారణమైన వారిపై తప్పుడు కేసులు పెట్టి, పగ తీర్చుకునే ప్రయత్నం చేయలేదు. దానికి ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, దాని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. అందువల్లే ఆయన ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నారు. గాంధీ హిందూ మతానికి ఏదో ద్రోహం చేశాడన్న పేరుతో గాడ్సే ఆయన్ని కాల్చి చంపాడు. నిజానికి మత ఘర్షణల చిచ్చు నుంచి భారతదేశాన్ని కాపాడినందుకు ఆయనంటే వాళ్లకి భయం. కోపం, పగ, ద్వేషం నుంచి మానవత్వ విలువలు పెరగవు. కోపం మానవత్వాన్ని హరిస్తుంది. విచక్షణ మందగిస్తుంది. అప్పుడిక మనిషి పశుప్రాయుడే. ఇదొక ఆటవిక లక్షణం మాత్రమే. ఈ తరహా జంతు లక్షణాలను గొప్పగా చిత్రీకరించుకొని సినిమాల్లోనే కాకుండా జీవితంలో కూడా ఆ కోపం ప్రదర్శించకపోతే నువ్వేదో చేతగాని వాడనుకుంటారేమోనన్న భయం. కోపం యొక్క గుండె తరచుగా ప్రతీకారాన్ని కోరుకుంటుంది' అంటారు నస్బామ్. ఈ మానవ బలహీనతను తమ రాజకీయ ప్రయోజనాలకు రెచ్చగొట్టి వాడుకోజూసే వారిలో మానవత్వం వుంటుందా? వారిని నాగరికులుగా పరిగణించగలమా?

# ఉప్పల్‌లో బ్లాక్ టిక్కెట్ల దందా!


## నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఉప్పల్ స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ కి సంబంధించి బ్లాక్ టిక్కెట్ల అక్రమ దందాపై పోలీసులు దాడులు చేశారు. ఎస్ఓటీ పోలీసులు నలుగురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 15 టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ టిక్కెట్ల దందా కొనసాగుతూనే ఉంది. ఐపీఎల్ 2025లో భాగంగా ఈ రోజు(ఆదివారం, మార్చి 23) ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ చూసేందుకు క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే బ్లాక్ టిక్కెట్ల దందా షురూ చేశారు కొంతమంది కేటుగాళ్లు. ఉప్పల్‌లో ఐపీఎల్ మ్యాచ్ టికెట్లను బ్లాక్ లో విక్రయిస్తున్న నలుగురిని ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 15 మ్యాచ్ టికెట్లను స్వాధీనం చేసుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించినట్లు మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఉప్పల్ పోలీసులు తెలిపారు





## పార్లమెంట్‌లో రేపటి నుంచి అరకు కాఫీ స్టాళ్లు



**ఢిల్లీ:** పార్లమెంట్ ప్రాంగణంలో 2 కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఆయన అవకాశం కల్పించారు. సంగం 1, 2 కోర్టు యార్డ్ వద్ద స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ అనుమతించారు. ఆయన ఆదేశాలతో రెండు స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని లోక్‌సభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఇప్పటికే దిల్లీ వెళ్లారు. నేటి సాయంత్రం ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దేశ రాజధానికి వెళ్లనున్నారు. సోమవారం నుంచి మార్చి 28 వరకు వీటి ఏర్పాటుకు అవకాశం కల్పించారు.

## అక్టోబరు నాటికి విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం 92.50%కి పెంపు

### పార్లమెంటు స్థాయీసంఘానికి తెలిపిన ఉక్కుశాఖ



దిల్లీ: అప్పు పుట్టని స్థితికి చేరిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కష్టాల నుంచి బయటపడేయడానికే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించామని, ఈ ఏడాది అక్టోబరు-డిసెంబరు త్రైమాసికం నాటికి దాని ఉత్పత్తి సామర్థ్యాన్ని 92.50%కి తీసుకుపోవడమే లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర ఉక్కుశాఖ తెలిపింది. తాజాగా పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో ఉక్కువ్యవహారాల పార్లమెంటరీ స్థాయీసంఘం ఈ విషయాన్ని పేర్కొంది. "నవరత్న కంపెనీ అయిన విశాఖ స్టీల్ ప్రత్యేకంగా బార్లు, రాడ్ల తయారీలో పేరుపొందింది. 2002-03 నుంచి 2014-15 వరకు నిరంతరంగా 13 ఏళ్లపాటు రూ.12,958 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇలాంటి సంస్థ 2024నాటికి మూలధనం కోసం తీసుకున్న రుణం, దానిపై వడ్డీ చెల్లించలేని స్థితికి చేరింది. 2024 సెప్టెంబరు 30 నాటికి దానిపై రూ.18,556 కోట్ల బ్యాంకు రుణాలున్నాయి. ద్రవ్య సంక్షోభం తలెత్తడంతో కంపెనీ రెండో బ్లాస్ట్‌ఫర్నేస్‌ను 2024 సెప్టెంబరు 12న మూసేసి సింగిల్ బ్లాస్ట్‌ఫర్నేస్‌తో నడుపుతూ వచ్చింది. సంస్థను గట్టెక్కించడానికి ప్రభుత్వం 2024 సెప్టెంబరులో రూ.500 కోట్ల ఈక్విటీ, రూ.1,140 కోట్ల మూలధన రుణం అందజేసింది.ఆ తర్వాత ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ రూ.11,440 కోట్ల పునరుజ్జీవ ప్యాకేజీకి ఆమోదముద్ర వేసింది. తద్వారా ఈ ప్లాంట్‌లోని మూడు బ్లాస్ట్‌ఫర్నేస్‌లను ప్రారంభించి సంస్థను పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలన్నది లక్ష్యం. ఇందులో భాగంగా 2025 జనవరి 16న కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీకి ఆమోదముద్ర వేసి జనవరి 30వ తేదీనాటికి తొలివిడత కింద సంస్థకు రూ.6,783 కోట్లు సమకూర్చింది. ఈ ప్యాకేజీ ద్వారా సంస్థను సమర్థంగా నడిపించడమే లక్ష్యమని ఉక్కు మంత్రిత్వశాఖ పేర్కొంది. సామర్థ్య వినియోగం, బ్లాస్ట్‌ఫర్నేస్‌ల నిర్వహణ, ఇతర సాంకేతిక కొలమానాలకు ఆ శాఖ విభిన్న లక్ష్యాలను నిర్దేశించి అమల్లో పెట్టింది. వీటన్నింటినీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. రెండో విడత నిధులు విడుదల చేసే నాటికి ఈ లక్ష్యాలన్నీ అమలయ్యేలా చూస్తోంది. ఈ ఏడాది జనవరి-మార్చి, ఏప్రిల్-జూన్ మధ్య త్రైమాసికాల్లో 63% చొప్పున, జులై-సెప్టెంబరు త్రైమాసికంలో 76%, అక్టోబరు-డిసెంబరు త్రైమాసికం నాటికి 92.50% ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవాలని ఉక్కుశాఖ నిర్దేశించింది. ఇవి గాడితప్పకుండా ఆర్ఐఎన్ఎల్ పనితీరును సమీక్షిస్తూనే ఆ సంస్థ సాధించిన పురోగతిని ఎప్పటికప్పుడు మాకు నివేదించాలి" అని స్థాయీసంఘం ఉక్కుశాఖను కోరింది.

## రుషికొండ బీచ్‌కు మళ్ళీ బ్లూఫ్లాగ్ గుర్తింపు

అనుసరించాలి.కొన్ని నెలల క్రితం రుషికొండ బీచ్ నిర్వహణలో లోపాలు బయటపడ్డాయి. బీచ్ పరిశుభ్రత, వ్యర్థ పదార్థాల నిర్వహణ, భద్రత సంబంధిత అంశాల్లో నిర్లక్ష్యం కనిపించడంతో బ్లూ ఫ్లాగ్ హోదా తాత్కాలికంగా రద్దయింది. ఈ పరిణామాల నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంది. పర్యాటక శాఖలో ఉన్నకీలక అధికారులను బదిలీ చేసింది.

**పునరుద్ధరణ కోసం తీసుకున్న చర్యలు**

బ్లూ ఫ్లాగ్ హోదా కోల్పోవడం పై విమర్శలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం, పర్యాటక శాఖ చర్యలు చేపట్టింది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రుషికొండ బీచ్‌ను సందర్శించి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచే దిశగా ప్రయత్నించారు. అధికారుల సమన్వయం లోపం కారణంగా జరిగిన తప్పిదాలను సరిదిద్దేలా చర్యలు తీసుకున్నారు.బ్లూ ఫ్లాగ్ ఇండియా నేషనల్ ఆపరేటర్ డాక్టర్ శ్రీజిత్ కురూప్, బ్లూ ఫ్లాగ్ జ్యూరీ సభ్యుడు అజయ్ సక్సేనా కలిసి బీచ్‌ను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి నాణ్యత వంటి అంశాల్లో మెరుగుదల కనపడడంతో తిరిగి బ్లూ ఫ్లాగ్ హోదా మంజూరైంది.

**భవిష్యత్తుకు ప్రణాళికలు**

బ్లూ ఫ్లాగ్ హోదాను నిలబెట్టుకోవడం కోసం:క్రమం తప్పకుండా బీచ్ పరిశుభ్రతను కాపాడాలని,వ్యర్థాల నిర్వహణ కోసం పర్యావరణహిత విధానాలను పాటించాలని,భద్రతా చర్యలను మరింత కఠినతరం చేయాలని బ్లూ ఫ్లాగ్ బృందం అధికారులకు సూచించింది.

**తిరిగి బ్లూ ఫ్లాగ్ గుర్తింపు**

బీచ్ నిర్వహణకు సంబంధించి అనేక ఆందోళనలు తలెత్తాయి. బీచ్‌లోకి వీధి కుక్కలు ప్రవేశించడం, పనిచేయని సిసిటివి కెమెరాలు, పేరుకుపోయిన వ్యర్థాలు, క్షీణిస్తున్న ప్రజా మరుగుదొడ్లు మరియు దుస్తులు మార్చుకునే గదులు మరియు దెబ్బతిన్న నడక మార్గాలు వంటి సమస్యలు నివేదించబడ్డాయి. ఫిబ్రవరి 13న, కొంతమంది వ్యక్తులు ఈ లోపాలకు సంబంధించిన ఫోటోగ్రాఫిక్ ఆధారాలను అందిస్తూ ఏ ఫ్ ఈఈకి ఫిర్యాదు చేశారు.ఈ ఆందోళనలను తీవ్రంగా పరిగణించి, రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ ను రద్దు చేయాలని ఎఫ్ఈఈ నిర్ణయించింది. ఈ నిర్ణయం తర్వాత, పర్యాటక శాఖ అధికారులు నిన్న బీచ్ నుండి బ్లూ ఫ్లాగ్ ను తొలగించారు.ఈ మార్పుల అనంతరం రుషికొండ బీచ్ తిరిగి బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పొందడంతో, ఇది విశాఖపట్నం పర్యాటక రంగానికి పెద్ద ఊరటనిచ్చింది. పర్యాటకులు, స్థానిక ప్రజలు దీన్ని విజయంగా భావిస్తున్నారు

## కొత్త డీజీపీ ఎంపికపై ప్రభుత్వం కసరత్తు

అధికారులైన మాదిరెడ్డి ప్రతాప్.. రాజేంద్ర నాథ్‌రెడ్డి.. హరీష్ కుమార్ గుప్తా.. కుమార్ విశ్వజిత్.. సుబ్రహ్మణ్యం పేర్లు కేంద్రానికి పంపించింది ఏపీ సర్కార్.. అయితే, వీరిలో మూడు పేర్లు ఎంపిక చేసి తిరిగి ఏపీ ప్రభుత్వానికి పంపనుంది కేంద్రం.. ప్రస్తుతం ఏపీ ఇంఛార్జ్ డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా కొనసాగుతోన్న విషయం విదితమే.. డీజీపీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంఛార్జ్‌ల నుంచి పూర్తిస్థాయి డీజీపీ నియామకానికి మొగ్గు చూపిన రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్సీ ద్వారా డీజీపీని ఎంపిక చేసి రెండేళ్లపాటు కొనసాగించాలని భావిస్తున్నట్టుగా తెలుస్తోంది.. అయితే, అందులో మెరిట్ ఆధారంగా హరీష్ కుమార్ గుప్తా పేరు ఉంటుందని, మరో రెండేళ్లపాటు ఆయనకు పోలీస్ బాస్ అవకాశం లభిస్తుందనే ప్రచారం సాగుతోంది..

## ఏపీలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు: మంత్రి నాదెండ్ల మనోహర్

పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో 34,78,445 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, తూకం, తేమ శాతం విషయంలో ఎలాంటి తేడాలు లేకుండా నిబద్ధతతో కొనుగోలు చేయడం కూటమి ప్రభుత్వం యొక్క పారదర్శక పాలనకు నిదర్శనమని ఆయన అన్నారు. శనివారం సాయంత్రం తెనాలిలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం ఏ మిల్లుకు ధాన్యం అమ్మాలనేది కూడా నిర్ణయించేదని, రైతులు మిల్లుల వద్ద రాత్రింబవళ్లు వేచి ఉండాల్సి వచ్చేదని ఆయన అన్నారు. ఎంత చేసినా సరైన మద్దతు ధర లభించేది కాదని, తేమ శాతం పేరుతో రైతులను మోసం చేసేవారని ఆయన విమర్శించారు. ధాన్యం అమ్మినా డబ్బులు ఎప్పుడు వస్తాయో, అసలు వస్తాయో లేదో కూడా తెలియని అయోమయ పరిస్థితి నెలకొనేదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యల మీద దృష్టి సారించిందని ఆయన అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రూ.8,003 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా, 24 గంటల్లో డబ్బులు చెల్లించడం ఒక రికార్డు అని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుపై వైసీపీ వర్గాలు దుష్ప్రచారం చేసినా, వాటిని తిప్పికొట్టామని ఆయన అన్నారు.

## ఒకే గ్రామంలో 200మందికి పైగా క్యాన్సర్

వెల్లడించారు.

**నీటి నమూనాలు సేకరణ**

భూగర్భ జలాలు, వాయు కాలుష్యం కేన్సర్ వ్యాప్తికి కారణమై ఉంటాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామంలోని 25 ప్రాంతాల్లో నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపారు. ఈ నివేదిక రెండు రోజుల్లో రానుందని అధికారులు తెలిపారు. గ్రామానికి సమీపంలో ఉన్న గ్రాసిమ్ పరిశ్రమ వల్లే కాలుష్యం తీవ్రంగా పెరిగి, దీనికి ఫలితంగా కేన్సర్ కేసులు పెరిగాయనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ దర్యాప్తుతో అసలు కారణం ఏంటో త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది.

**జాగ్రత్తలు,,**

కేన్సర్‌ను నివారించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం అత్యంత అవసరం. పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవడం, తాజా పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినడం,మద్యం, పొగత్రాగటం వంటి ఆరోగ్యానికి హానికరమైన అలవాట్లను మానుకోవడం మంచిది .నిత్యం వ్యాయామం చేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, ఆరోగ్య పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవడం ఎంతో అవసరం.

## టెన్త్ పరీక్ష కేంద్రంలో కాపీయింగ్ కి పాల్పడ్డ విద్యార్థులు ఐదుగురు డీబార్!

స్పందించిన డిఈఓ రెండు రోజుల పాటు అక్కడి పరిస్థితులపై ఆరా తీయగా షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. జిల్లాలోని అదే మండలంలో ఐఐఐటి ఉంది. ఇక్కడ పదోతరగతి పరీక్షల్లో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు దక్కుతాయి. దాంతో ఐఐఐటి లో సీట్లు పొందేందుకు ఉపాధ్యాయుల సహకారంతో మాస్ కాపీయింగ్ జరుగుతున్నట్లు అధికారులకు సమాచారం అందింది.

**డీబార్** డిఈఓ ఆధ్వర్యంలో నాలుగు టీమ్ లు కుప్పిలి గ్రామ%శీ%లో రైడ్ చేశాయి. మోడల్ స్కూల్ లో రెండు పరీక్ష కేంద్రాలతో పాటు స్థానిక ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలపైన దాడి చేయగా మొత్తం వ్యవహారం బయట పడింది. మోడల్ స్కూల్ ఏ పరీక్షా కేంద్రంలో ముగ్గురు విద్యార్థులు, బి పరీక్షా కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు మాస్ కాపీయింగ్ చేస్తూ పట్టుబడ్డారు. పట్టుబడిన ఐదుగురు విద్యార్థులను అధికారులు డీబార్ చేశారు. రెండు పరీక్షా కేంద్రాల్లో మొత్తం ఐదుగురు విద్యార్థులు మాస్ కాపీయింగ్ చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. స్థానిక జేడ్ పి ఉన్నత పాఠశాలలోనూ ఇంగ్లీష్ ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఉపాధ్యాయులే లిఖించి పంపుతున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ వ్యవహారంలో ఒక్కో విద్యార్థి నుంచి రూ. 10 వేలు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఐదుగురు విద్యార్థులను డిబార్ చేయటంతో పాటు 14మంది ఉపాధ్యాయులు, ఒక నాన్ టీచింగ్ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

# అమృత్ సర్ లో స్వర్ణ దేవాలయాన్ని సందర్శించిన నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు

**పంజాబ్ లో పర్యటించిన లోకేశ్ కుటుంబం - స్వర్ణ దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు**

**అందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించానన్న లోకేశ్**





అమరావతి ఫిబ్రవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ మంత్రి నారా లోకేశ్ నేడు కుటుంబ సమేతంగా పంజాబ్ లో పర్యటించారు. అమృత్ సర్ లో ఉన్న సిక్కుల సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. స్వర్ణ దేవాలయంలో లోకేశ్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... అందరికీ సుఖశాంతులు కలగాలని ప్రార్థించినట్టు తెలిపారు. కాగా, స్వర్ణ దేవాలయ సందర్శన సందర్భంగా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ సిక్కు మతాచారాల ప్రచారం తలకు పవిత్రమైన వస్త్రాన్ని కట్టుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కు మోదీ, చంద్రబాబు నివాళి

**నేడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కిన రోజు**

**1931 మార్చి 23న వీరిని ఉరి తీసిన బ్రిటీష్ ప్రభుత్వం**

**ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుందామన్న చంద్రబాబు**

**వీరి పేర్లు వింటేనే గుండె గర్వంతో నిండిపోతుందన్న మోదీ**





స్వాతంత్ర్య సమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన సంగతి తెలిసిందే. వారు ప్రాణత్యాగం చేసిన షహీద్ దివస్ సందర్భంగా వారికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. భారత జాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటాలు చేసి యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమరవీరులు అని చంద్రబాబు కొనియాడారు. ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి నివాళి అర్పిద్దామని చెప్పారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు ప్రధాని మోదీ కూడా నివాళి అర్పించారు. వీరి పేర్లు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో నిండిపోతుందని చెప్పారు. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడారని అన్నారు. ఈ త్యాగమూర్తులను ఈరోజు దేశం స్మరించుకుంటోందని చెప్పారు. 1931 మార్చి 23న ఈ ముగ్గురినీ బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసింది. బ్రిటీష్ అధికారి శాండర్స్ ను హత్య చేయడం, పార్లమెంట్ లో బాంబులు వేయడం వంటి కారణాలు చూపుతూ ఈ ముగ్గురినీ ఉరి తాశారు. ఈ ఘటన భారత స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రతరం చేసింది. వీరి ప్రాణత్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది మార్చి 23న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు.

# నీటి నిల్వతో భవితకు బంగారు బాట

**1.55 లక్షల పంట కుంటలతో ఒక టీఎంసీ నీళ్లు అందుబాటులోకి**

**నాకు కూడా పని లేకపోతే ఉపాధి కూలీగా వెళతా**

**త్వరలో అన్ని జిల్లాల్లో పర్యటిస్తా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

కర్నూలు ఫిబ్రవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**: నీటి నిల్వతో భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటల ద్వారా ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసుకోవచ్చని చెప్పారు. ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో పంట కుంట నిర్మాణ పనులకు శనివారం ఆయన భూమి పూజ చేశారు. కుంటను ఉపాధి కూలీలతో కలిసి లాంఛనంగా తవ్వి, రాష్ట్రవ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటలు తవ్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు.**

శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి కూడా చిన్నచిన్న నీటి తటాకాలు తవ్వే సంప్రదాయం ఉందని గుర్తుచేశారు. ఆయన హయాంలో మాదిరిగానే రాయలసీమ.. మళ్లీ రతనాల సీమగా మారాలని ఆకాంక్షించారు. ప్రతి రైతు తన పొలానికి అనుబంధంగా పంట కుంటను అభివృద్ధి చేసుకుంటే సాగు నీటితోపాటు అందులో చేపలు, బాతులు పెంచడం, కుంట చుట్టూ మొక్కలు నాటి వాటి నుంచి సైతం కొంత ఆదాయం సమకూర్చుకోవచ్చని పవన్ కల్యాణ్ చెప్పారు. మే నెలాఖరుకల్లా పంట కుంటల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఉపాధి హామీ పనులతో అన్నదాతల జీవితాల్లో వెలుగు నిండాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని చెప్పారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద 97.44 లక్షల మంది కూలీలకు వారి స్వగ్రామాల్లోనే ఉపాధి చూపగలుగుతున్నామని పేర్కొన్నారు. కష్టపడే ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకంలో పని లభిస్తుందని.. నాకైనా పని దొరక్కపోతే ఉపాధి కూలీగా మారేందుకు సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. 'గతంలో ప్రపంచ రికార్డు సృష్టించేలా ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాం. అనుభవజ్ఞుడైన

ముఖ్యమంత్రి ఉండటంతో పల్లె పండగ విజయవంతమైంది. ఉపాధి హామీ బకాయిలు రెండు రోజుల్లో జమయ్యేలా చూస్తాం' అని చెప్పారు. గత ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రాజకీయ ఉపాధి పథకంగా మార్చిందని విమర్శించారు. లబ్ధిదారులు ఎవరో కూడా తెలియకుండా పనులు చేసిందని మండిపడ్డారు.



### 8 నెలల్లోనే 4 వేల కి.మీ. రోడ్లు నిర్మించాం

వైకాపా ఐదేళ్ల పాలనలో 4,276 కి.మీ. మేర రహదారులు నిర్మిస్తే.. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కేవలం 8 నెలల్లోనే 4 వేల కి.మీ.ల మేర రహదారులను నిర్మించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఉపాధి హామీ పథకం కింద ఇప్పటివరకు రూ.9,597 కోట్లు వెచ్చించామన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో జన్‌మన్ పథకం కింద ఆదివాసీ గ్రామాలకు రహదారులు నిర్మించడంతోపాటు ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.

### 'కొణిదెల'కు సొంత ట్రస్టు నిధులు

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని కొణిదెల గ్రామాన్ని సొంత ట్రస్టు నుంచి రూ.50 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేయనున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఆ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గతంలో ప్రకటించానని, త్వరలోనే ఆ ఊరిని సందర్శిస్తానని చెప్పారు. అన్ని జిల్లాల్లో పర్యటించాలని భావిస్తున్నామని.. గ్రామాలకు వెళ్లినప్పుడు రెండు రోజులు ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. కర్నూలు విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని రెడ్డి సంఘం నాయకులు వినతిపత్రం ఇచ్చారని.. అందుకు తనవంతు కృషి చేస్తానని పవన్ హామీ ఇచ్చారు. తమను ఎస్టీల్లో కలపాలని వాల్మీకి సంక్షేమ సంఘం ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రితో మాట్లాడతానని, గాజుల బలిజ వర్గీయులను బీసీ-డిలోకి మార్చేందుకు చర్యలు తీసుకుంటామని, కుల ధ్రువీకరణ పత్రం పొందలేకపోతున్న బుడగజంగాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

### ఇతర ధర్మాలను వంద శాతం గౌరవిస్తా

తాను హిందూ ధర్మం గురించి మాట్లాడుతుంటే ఇతర మతాల గురించి ఏదో అంటున్నానని భావిస్తున్నారని.. తాను ఇతర మతాల గురించి ఎప్పుడూ అననని పవన్ కల్యాణ్ చెప్పారు. తన ధర్మాన్ని పాటిస్తూనే ఇతర మతాలను వంద శాతం గౌరవిస్తానని స్పష్టం చేశారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, జయసూర్య తదితరులు ప్రసంగించారు.

### ఐఏఎస్ అధికారులకు అభినందనలు

కర్నూలు: ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేస్తున్న ఐఏఎస్ అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు.

# రాజమండ్రిలో తల్లీకుమార్తె దారుణ హత్య

**హుకుంపేట వాంబే కాలనీలో ఘటన - కత్తితో పొడిచి హత్య చేసిన యువకుడు**

**ప్రేమ వ్యవహారమే కారణమని భావిస్తున్న వైనం**

రాజమహేంద్రవరం ఫిబ్రవరి 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో తల్లీకూతురు దారుణ హత్యకు గురయ్యారు. హుకుంపేట వాంబే కాలనీలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరుకు చెందిన ఎండీ సల్మా (38), ఆమె కుమార్తె సానియా (16)ను ఓ యువకుడు కత్తితో పొడిచి హతమార్చాడు. హత్య జరిగిన అనంతరం నిందితుడు ఇంటికి తాళం వేసి పరారయ్యాడు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో బంధువులు ఇంటికి వచ్చి తలుపు తట్టగా ఎటువంటి స్పందన లేకపోవడంతో అనుమానం వచ్చి కిటికీలోంచి చూడగా మృతదేహాలు కనిపించాయి. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్పీ నరసింహ కిశోర్, ఏఎస్పీ సుబ్బరాజు, డీఎస్పీ విద్య, బొమ్మూరు సీఐ కాశీ విశ్వనాథ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలు సేకరించి, కేసు దర్యాప్తు ప్రారంభించారు. సానియాను ప్రేమించిన వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అన్ని కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# బెంగళూరులో కుప్పకూలిన 120 అడుగుల రథం..

**ఇద్దరు మృతి, మరో ఇద్దరి పరిస్థితి..**





ఈదురుగాలుల ధాటికి నిన్న సాయంత్రం రథం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో లోహిత్, జ్యోతి అనే ఇద్దరు వ్యక్తులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి చికిత్స కొనసాగుతోంది. జాతరకు తీసుకువస్తున్న దొడ్డనాగరమంగళ గ్రామ రథం చిక్కనగరమంగళ సమీపంలో కూలిపోయింది. ఈ ఘటనలో కర్నాటకలోని హుస్కూర్ మద్దురమ్మ జాతరలో విషాదం చోటుచేసుకుంది. ఆలయ రథం కుప్పకూలిన ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈదురుగాలుల ధాటికి నిన్న సాయంత్రం రథం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో లోహిత్, జ్యోతి అనే ఇద్దరు వ్యక్తులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి చికిత్స కొనసాగుతోంది. జాతరకు తీసుకువస్తున్న దొడ్డనాగరమంగళ గ్రామ రథం చిక్కనగరమంగళ సమీపంలో కూలిపోయింది. ఈ ఘటనలో మరణించిన వారు తమిళనాడులోని హెూసూర్‌కు చెందిన రోహిత్ (26), బెంగళూరులోని కెంగేరికి చెందిన జ్యోతి (14)గా గుర్తించారు. లక్కసంద్రకు చెందిన రాకేష్, మరో మహిళ తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి హెబ్బుగోడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని పోలీసులు తెలిపారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామి
# స్వర్ణ సంపెంగ పుష్పార్చన

సింహాచలం మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సింహగిరిపై గల అప్పన్నస్వామి ఆలయంలో స్వర్ణ సంపెంగ పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారము నాడు స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి పలు ఆరాధన సేవ కార్యక్రమాలు అనంతరం భక్తులకు సర్వదర్శన భాగ్యన్ని ఆలయ అధికార్లు కల్పించారు. ప్రతి ఆదివారము లాగే భాండాగారం నుండి 108 బంగారు సంపెంగ పుష్పాలను తీసి ఆలయ ఎ.ఇ.ఓ .నక్కాన ఆనందకుమార్ నేతృత్వంలో నాదస్వరవాయిద్య మేళాతాలతో భక్తులచే బేడా ప్రదక్షిణ నిర్వహించారు.



అక్కడనుండి నేరుగా బంగారు సంపెంగ పుష్పాలను స్వామి పాదాలచెంత ఉంచి అష్టోత్తర కార్యక్రమం నిర్వహించారు . అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు శేషవస్త్రాలు , తీర్థప్రసాదాలు భక్తులకు ఆలయ అధికార్లు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఎ.ఇ.ఓ .నక్కాన ఆనందకుమార్, అర్చకస్వాములు , %హ్యా.ఖీ% . జవాన్లు , భక్తులు , ఆలయ సిబ్బంది

## వీరు మామాకు
# ఆంధ్ర ప్రదేశ్ ఐకాన్ అవార్డు



విశాఖపట్నం మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రముఖ రేడియో సంస్థ రేడియో సిటీ నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ ఐకాన్ అవార్డ్స్ లో భాగంగా, ప్రముఖ అంతర్జాతీయ సెలబ్రిటీ ఈవెంట్ మేనేజర్, యాంకర్ వీరు మామ ఆంధ్ర ప్రదేశ్ ఐకాన్ అవార్డు - పెయోనీర్ ఇన్ ఈవెంట్స్ గా అవార్డు టాలీవుడ్ హీరోయిన్ దక్ష నగర్కర్ చేతుల మీదుగా అందుకున్నారు.

# చిరస్మరణీయులు కులపతి ఐవిఎల్ శాస్త్రి




విశాఖపట్నం మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

డాబాగార్డెన్స్ వద్ద గల ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి కార్యాలయంలో సంగీత జన కులం వ్యవస్థాపకులు దివంగత ఐ వి ఎల్ శాస్త్రి గారి98వ పుట్టినరోజు సందర్భంగా సంస్మరణ సభ ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని శాస్త్రి గారి ప్రియ శిష్యులు సంగీత విద్వాంసులు ఆకొండి వెంకటరావు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి మౌనం పాటించి ఘన నివాళులు అర్పించడం జరిగింది .

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆధ్యాత్మిక గురువు ఎం వి రాజశేఖర్ సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విశాఖలో సంగీత జనకులం అనే సంగీత సంస్థను స్థాపించి తద్వారా వేలాది మందికి శాస్త్రీయ సంగీతాన్ని నేర్పించిన ఘనత ఒక్క ఐవిఎల్ శాస్త్రికే దక్కుతుందన్నారు . శాస్త్రిగారు వారి జీవితకాలంలో చేసిన సంగీత సేవలను కొనియాడారు . ఐ విల్ శాస్త్రి సంగీత సమితి శిష్య బృందం సామూహికంగా



సంకీర్తన చేశారు . ఈ కార్యక్రమంలో ఐ వి ఎల్ శాస్త్రి సంగీత సమితి సంస్థ ప్రతినిధులు ఏ వెంకటరావు , కె సుబ్రహ్మణ్యం , పి జగన్ మోహన రావు , వి మధుసూదనరావు , గణేష్ మధుబాబు , మహేశ్వర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# భక్తులకు ఉచితంగా మజ్జిగ పాలు



సింహాచలం మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అప్పన్న స్వామి భక్తులకు ఉచితంగా మజ్జిగ , పిల్లలకు పాలు పంపిణి చేశారు. శనివారం నాడు ఈ కార్యక్రమం చేపట్టారు. నిత్యం శ్రీవరహాలక్ష్మి నృశింహస్వామి ఆలయా నికి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుంటున్నారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు, ఎండ వేడిమిని తట్టుకునే విధంగా సింహాచల దేవస్థానం కార్యనిర్వహణాధికారి సుబ్బారావు స్వయముగా గ్లాసులతో మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన చేకూరింది. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని క్యూ లైన్ లోని భక్తులు కోరారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా
## పేద వితంతువుకు ఇల్లు నిర్మించి అప్పగించిన
# ఉక్కునగరం శ్రీ సత్య సాయి సేవా సమితి



విశాఖపట్నం మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా, ఉక్కునగరంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి, నడుపూరులోని డైరీ కాలనీలో పేద వితంతువు శ్రీమతి శారదాంబ కోసం ఒక ఇల్లు నిర్మించడం ద్వారా గొప్ప సేవా కార్యకలాపాన్ని చేపట్టింది. ఈరోజు డైరీ కాలనీలో నిర్వహించిన హృదయపూర్వక కార్యక్రమంలో, భక్తులు మరియు స్థానిక నివాసితుల సమక్షంలో శ్రీ ఆర్.ఎ. నాయుడు, శ్రీమతి ఈశ్వరి, శ్రీ జి. రామకృష్ణ, శ్రీ బి. బాబు రావు, శ్రీ ఎస్.కె.ఆర్.కె. రాజు, శ్రీ పి. ప్రకాష్ మరియు శ్రీ నడుపురు శ్రీనివాస్ కొత్తగా నిర్మించిన ఇంటిని శ్రీమతి శారదాంబకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీ జి. రామకృష్ణ మాట్లాడుతూ, ఈ చొరవ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా యొక్క ప్రధాన బోధనలైన “అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు” మరియు “ఎప్పటికీ సహాయం చేయు, ఎప్పటికీ బాధించకు” అనే వాటిని ప్రతిబింబిస్తుందని అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి జన్మ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇటువంటి నిస్వార్థ సేవా కార్యకలాపాలను కొనసాగించడానికి సమితి కట్టుబడి ఉందని ఆయన అన్నారు.

# వెలుగులో అవినీతిపై నిలదీసిన సభ్యులు

దుంబ్రిగుడ మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ బి ఈశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెలుగు శాఖలో జరిగిన అవినీతిపై సభ్యులు వెలుగు ఏపీఎం ను నిలదీశారు. గసభ పంచాయతీ అద్రగుడ ,లోగిలి, మొర్రిగూడ, జంగిడివలస గ్రామాల్లోని డ్వాక్రా సభ్యులు పొదుపు చెల్లించిన డబ్బులను సీసీలు జమ చేయకుండా కాజేసారని ఆ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత నిలదీశారు. గసభ పంచాయితీలో నాడు నేడు రెండవ పేజ్ ద్వారా మంజూరైన జంగిడి వలస, గొంధివలస , సిమిలిగూడ పాఠశాల భవనాలు అధికారులు ఎందుకు జాప్యం



చేస్తున్నారంటూ ఎంఈఓ ను సుందర్రావును సర్పంచ్ సునీత ప్రశ్నించారు. తక్షణమే పనులు పూర్తి చేయాలని లేనిపక్షంలో వచ్చే సర్వసభ్య సమావేశంలో మళ్లీ నిలదీయాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.

డ్వాక్రా సభ్యులు చెల్లించిన డబ్బులకు రిసిప్టులు కూడా వెలుగు సిబ్బంది ఇవ్వడం లేదంటూ లైగండ, ఖండ్రుం పంచాయతీ సర్పంచులు కె హరి, ఎంపిటిసి నిలదీశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఐసిడిఎస్, వైద్య శాఖ మెడికల్ క్యాంపుల్లో, ఇతర శాఖలు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు భాగస్వామ్యం చేయాలని గత సమావేశంలో చర్చించిన ఎందుకు భాగస్వామ్యం చేయడం లేదంటూ సభ్యులు ముక్తకంఠంతో అధికారులను నిలదీశారు. ఇకనుంచి అయినా పనితీరు మార్చుకుని స్థానిక ప్రజాప్రతినిధులకు భాగస్వామ్యం చేసుకుని ముందుకు వెళ్లాలని వారు అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిహెచ్ జానకమ్మ,ఎంపీడీవో ప్రేమ్ సాగర్, వైస్ ఎంపీపీలు ఎస్ ఆనంద్, పి లలిత, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో 25, 30 తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

శ్రీవారి ఆలయంలో 25, 30వ తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తితిదే శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. 25న కోయిల్ఆళ్వార్ తిరుమంజనం, 30న ఉగాది పురస్కరించుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. దీంతో 24, 29వ తేదీల్లో ఎలాంటి సిఫారసు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను ఈ నెల 23న స్వీకరించి 24న దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపింది.

### తిరుమలకు పోటెత్తిన భక్తులు

వారాంతం నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శనివారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం వద్ద ఘాట్ రోడ్డులో వాహనాలు బారులు తీరాయి. కాలినడకన వెళ్లే భక్తులతో అలిపిరి మొదటి మెట్టు వద్ద రద్దీ నెలకొంది.

# ఏప్రిల్ 28న కెనడాలో ఎన్నికలు..!

**కెనడా : కెనడా ప్రధానమంత్రిగా మార్క్ కార్నీ ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన ముందస్తు ఎన్నికలకు సిద్ధమైనట్లు సమాచారం. ఏప్రిల్ 28న ఫెడరల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు కథనాలు వెలువడుతున్నాయి.**

కెనడా పార్లమెంటులో మొత్తం 338 స్థానాలున్నాయి. వీటికి ఏప్రిల్ 28న ఎన్నికలు నిర్వహించనున్నట్లు కార్నీ ఆదివారం ప్రకటించే అవకాశం ఉందని అధికారిక వర్గాలు తెలిపాయి. ప్రధాని కార్నీ కెనడా రాజధాని ఒట్టావా నుంచి బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. లిబరల్ పార్టీ శనివారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. జనవరిలో జస్టిన్ ట్రూడో (%జీబర్అఅ ్తీబఎముబ%) ప్రధాని పదవికి రాజీనామా చేయడంతో లిబరల్ పార్టీ సభ్యులు తదుపరి ప్రధానిగా కార్నీని ఎన్నుకున్నారు. కొత్త నాయకత్వం ఏర్పడిన తర్వాత గ్లోబల్ న్యూస్ నిర్వహించిన పోల్ సర్వేల్లో ఓటర్లు అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. 42 శాతం మంది ఓటర్లు లిబరల్ పార్టీకి మద్దతివ్వగా.. 36 శాతం మంది కన్జర్వేటీవ్‌కు అనుకూలంగా ఉన్నారు. ఇక 48 శాతం మంది మార్క్ కార్నీ నాయకత్వాన్ని ఆమోదించగా.. 30 శాతం మంది వ్యతిరేకిస్తున్నారట.

ఇదిలాఉండగా.. అతిపెద్ద వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై మార్చి 4 నుంచి అమెరికా 25శాతం సుంకాలు వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా యూఎస్‌లో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రంప్ చురకలంటించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో ఆ దేశంలో జరగనున్న ఎన్నికలు కీలకంగా మారాయి.

# అమరావతిలో అద్భుతంగా శ్రీ వారి ఆలయం

### రూ.185 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి

### తిరుమలను తలపించేలా సర్వ హంగులు

అమరావతి, మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఇల వైకుంఠంలా విరాజిల్లే తిరుమల క్షేత్ర వైభవాన్ని అమరావతిలోనే దర్శింపజేసేలా రాజధానిలో శ్రీవారి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నడుంకట్టింది. ఆలయం చుట్టూ భారీ ప్రాకారం, ప్రధాన ముఖద్వారం వద్ద ఏడు అంతస్తులతో మహారాజ గోపురం, మూడు దిక్కుల్లో ఐదు అంతస్తులతో గోపురాలు, మాడ వీధులు, పుష్కరిణితో పాటు స్వామివారికి నిత్య కైంకర్యాలు, ఉత్సవాలతో అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దనుంది. రాజధాని నిర్మాణ పనుల్ని మొదలు పెడుతున్న ప్రభుత్వం.. సమాంతరంగా శ్రీవారి ఆలయాన్ని రూ.185 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ నెల 14న తితిదే అధికారులు వివరించారు. ఆయన ఆమోదముద్ర వేయడంతో అమలుకు సిద్ధమవుతున్నారు. రాజధానిలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని తితిదే ఆధ్వర్యంలో ఈ నెల 15న కన్నుల పండుగలా నిర్వహించడం ద్వారా అమరావతి పునర్వైభవానికి ప్రభుత్వం నాంది పలికింది.

### జగన్ కక్షగట్టినా భక్తులతో కళకళ

రాజధానిలో శ్రీవారి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించాలని ఏడేళ్ల ముందు అప్పటి తెదేపా ప్రభుత్వం నిర్ణయించింది. వెంకటపాలెం వద్ద ప్రధాన అనుసంధాన రహదారికి, కృష్ణా కరకట్టకు మధ్యలో 25 ఎకరాల్ని కేటాయించింది. రూ.150 కోట్ల అంచనా వ్యయంతో తిరుమలను తలపించేలా శ్రీవారి ఆలయం నిర్మించాలన్నది ఆలోచన. ఈ ప్రతిపాదనకు తితిదే ధర్మకర్తల మండలి 2018లో ఆమోదం తెలిపింది. ప్రణాళికలు సిద్ధమై పనులు ప్రారంభించిన కొన్నాళ్లకే అధికారంలోకి వచ్చిన వైకాపా.. రాజధానిపై కక్షగట్టి ఎక్కడి పనులు అక్కడే నిలిపేసింది. శ్రీవారి ఆలయ నిర్మాణ పనులూ నిలిచిపోయాయి. ఆ తర్వాత జగన్ ప్రభుత్వం ఆదేశాలలో ఆలయ ప్రణాళికను తితిదే కుదించింది. అంచనా వ్యయాన్ని రూ.36 కోట్లకు పరిమితం చేసింది. ప్రధాన ఆలయం, లోపాలి ప్రాకారం, ఒక రాజగోపురం, ధ్వజస్తంభ మండపాలు మాత్రం నిర్మించి మమ అనిపించింది. జగన్ ప్రభుత్వం అంతలా కక్షగట్టినా అమరావతిలోని శ్రీవారి ఆలయం భక్తులతో నిత్యం కళకళలాడుతోంది.

### సకల హంగులతో నిర్మాణం..!

ఏడేళ్ల క్రితం శ్రీవారి ఆలయాన్ని ఏ స్థాయిలో నిర్మించాలనుకున్నారో దానికి మించి సకల హంగులూ కల్పించనున్నారు. ఆలయానికి లోపలి ప్రాకారం మాత్రమే ఉండగా, ఇప్పుడు వెలుపలి ప్రాకారాన్నీ నిర్మించనున్నారు. వెలుపలి ప్రాకారానికి తూర్పు దిక్కున మహారాజగోపురం, పశ్చిమ, ఉత్తర, దక్షిణ దిశల్లో రాజగోపురాలు ఉంటాయి. వాటితో పాటు కల్యాణోత్సవ, ఉత్సవ మండపాలను రూ.84 కోట్లతో నిర్మిస్తారు. ఆర్జిత సేవల మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రాధా మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి నిర్మిస్తారు. ఆలయ ప్రాంగణంలో కట్‌స్టోన్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేస్తారు. వీటన్నిటికీ కలిపి రూ.44 కోట్లు వెచ్చిస్తారు. రూ.6 కోట్లతో ఆలయానికి చుట్టూ మాడ వీధులు, అప్రోచ్ రహదారులు ఏర్పాటు చేస్తారు. అన్నదానం కాంప్లెక్స్, అర్చకులు, సిబ్బంది క్వార్టర్లు, రెస్ట్ హౌస్, భక్తులు వేచివుండే హాల్ వంటి నిర్మాణాల్ని రూ.20 కోట్లతో చేపడతారు. రూ.20 కోట్లతో ధ్యాన మందిరాన్ని నిర్మిస్తారు. విద్యుత్ సబ్ స్టేషన్, సోలార్ లైటింగ్ విధానం, సోలార్ పవర్ ప్లాంట్ తదితరాలను రూ.11 కోట్లతో ఏర్పాటు చేస్తారు.



# ఆదర్శ ప్రాయంగా మాతృమూర్తి పురస్కారాలు

విశాఖపట్నం మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

శనివారం సాయింత్రం స్థానిక విశాఖ పౌర గ్రంధాలయంలో మేడా బుజ్జమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో జరిగిన మేడా బుజ్జమ్మ మాతృమూర్తి సేవా పురస్కారాలు-2025 కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి మేడా పద్మావతి పురస్కార గ్రహీతలను పరిచయం చేయగా , మిలటరీ మాజీ సుబేదార్ మేజర్ అయిన చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మేడా మస్తాన్ రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా మాతృమూర్తి సేవా పురస్కారాలు అందచేయడానికి కారణాలు, మరియు ట్రస్టు చేస్తున్న సేవా ప్రోత్సాహిక కార్యక్రమాల గురించి వివరించారు





అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ కులపతి ప్రొఫెసర్ డా. జి.ఎస్.ఎన్.రాజు గారు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని, గత ఎనిమిది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా అర్హులను గుర్తించి అందజేస్తున్న మాతృమూర్తి సేవా పురస్కారాలు వల్ల ప్రస్తుత సమాజంలో ఎందరికొ స్ఫూర్తి కలిగిస్తుందని అభినందించి పురస్కార గ్రహితలైన శ్రీమతి ముంగడ సౌధామణి, శ్రీ బిరదవోలు చంద్రశేఖర్ రెడ్డి , శ్రీ వెత్సా గుప్తా, శ్రీ కె.ఎల్.నరసింహం , శ్రీ చెల్లిబోయిన రమేష్ కుమార్ యాదవ్ లను అతిథులుగా విచ్చేసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ వి. బాల మోహన్ దాస్ గారు , రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకుడు శ్రీ వి.వి.రమణమూర్తి , సద్గురు సేవాశ్రమం నిర్వాహకులు శ్రీ సాయిరాం స్వామీజీ గార్ల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఆద్యంతం లిమ్కా రికార్డ్ గ్రహీత వేముల భాస్కరాచారి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మేడా మస్తాన్ రెడ్డి స్వాగతం పలికిన అనంతరం ఫ్రెండ్స్ రిథమ్స్ సినీ సంగీత సంస్థ గాయకులు పి.వి.ఎస్.వి.ప్రసాద్ , ఎం.ఎస్.మాధవ్ , వి.ప్రభాకర్ , మెలోడీ సత్యనారాయణ, శ్రీమతి నాగలక్ష్మి, పావని , సుజాత పాడిన అమ్మ పాటలు ఆహుతులను అలరించగా, తానాచే గుర్తింపబడిన సామాజిక త్రిశతి ( పద్యకృతి) పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరణ చేసిన అనంతరం రచయిత శ్రీ చిన సూర్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇటీవలే ప్రమాదంలో భర్తను కోల్పోయిన గ్రంథాలయం హౌస్ కీపింగ్ మహిళ శ్రీమతి కె .వరలక్ష్మి కు ట్రస్ట్ వారు 5000/- రూ.లు సహాయం అందించారు. వెత్సా రామకృష్ణ పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత లేబర్ కమిషనర్ శ్రీ డి.ఆర్.కె.రావు గారు వందన సమర్పణతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మేడా శివారెడ్డి, తాళాభక్తుల లక్ష్మీ ప్రసాద్, పి.లలిత, వర్రే నాంచారయ్య , గాయకులు పుండరీ కుమార్ ఇమంది ఈశ్వర్ రావు , పి. కె.దుర్గా ప్రసాద్,కొణతాల రాజు , ధనుంజయ్, శ్రీమతి మంజుల , వివిధ కళా సంస్థల అధిపతులు , మరియు మాతృ ప్రేమికులు అత్యధిక సంఖ్యలొ ప్రేక్షకులు కార్యక్రమంలొ పాల్గొని విజయవంతం చేశారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక

# గాజాలో 50,000ను దాటిన మృతుల సంఖ్య



గాజా సిటీ : గాజాపై ఇజ్రాయిల్ మారణకాండ కొనసాగుతూనే ఉంది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ధిక్కరించి గాజాపై దాడులు చేపడుతోంది. మృతుల సంఖ్య 50,000ను దాటిందని హమాస్‌కి చెందిన ఆరోగ్య సంస్థ ఆదివారం ప్రకటించింది. 2023 అక్టోబర్‌లో గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 50,021 మంది మరణించారని ఒక ప్రకటనలో తెలిపింది. 1,13,274 మంది గాయపడ్డారని పేర్కొంది. గాజా పౌర రక్షణ సంస్థ కూడా మృతుల సంఖ్య 50,000 దాటిందని నిర్ధారించింది.

# అన్ని వేళ్లూ జస్టిస్ వర్మ వైపే!

**జడ్జి నివాసం సమీపంలో కాలిన నోట్లు నిర్ధారించిన పారిశుధ్య కార్మికులు**
**గదిలో నాలుగైదు బస్తాల్లో నగదు బయటపెట్టిన సుప్రీంకోర్టు నివేదిక**
**లోతైన దర్యాప్తు కోసం త్రిసభ్య కమిటీ నియామకం**





న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన నివాసం సమీపంలో కాలిపోయిన కరెన్సీ నోట్లు కన్పించడం కలకలం రేపింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఆ ప్రాంతంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు ఇంద్రజిత్ చెత్తను సేకరిస్తుండగా కాలిపోయిన ఐదు వందల రూపాయల నోట్ల ముక్కలు కన్పించాయి. కొద్ది రోజుల క్రితం కూడా ఇంద్రజిత్‌కు ఇలాగే నోట్ల ముక్కలు కన్పించాయి కానీ అగ్నిప్రమాదం ఎలా జరిగిందో, ఎక్కడ జరిగిందో ఆయనకు తెలియలేదు. 'ఈ సర్కిల్‌లోనే మేము పనిచేస్తుంటాం. రోడ్ల మీద ఉన్న చెత్తను సేకరిస్తాం. నాలుగైదు రోజుల క్రితం ఇక్కడ శుభ్రం చేశాం. కాలిపోయిన ఐదు వందల రూపాయల నోట్ల ముక్కలు కొన్ని కన్పించాయి. ఇప్పుడు కూడా ఒకటి రెండు ముక్కలను గమనించాం. అగ్నిప్రమాదం ఎక్కడ జరిగిందో మాకు తెలియదు. మా పని అంతా చెత్తను సేకరించడమే' అని ఇంద్రజిత్ తెలిపారు. మరో పారిశుధ్య కార్మికుడు సురేందర్ కూడా దీనిని ధ్రువీకరించారు. 'చెత్తను సేకరించి వాహనాలలో నింపుతాం. నాలుగైదు రోజుల క్రితం కాలిపోయిన ఐదు వందల రూపాయల నోట్ల ముక్కలు కన్పించాయి. ఇప్పుడు కూడా కొన్ని దొరికాయి' అని ఆయన చెప్పారు.

### బస్తాల్లో కరెన్సీ నోట్లు

ఇదిలావుండగా సుప్రీంకోర్టు విడుదల చేసిన నివేదిక ప్రకారం స్టోర్‌రూమ్‌గా ఉపయోగిస్తున్న ఔట్‌హౌస్‌లో కాలిపోయిన నాలుగైదు బస్తాల కరెన్సీ నోట్లు లభించాయి. జడ్జి నివాసంలోకి ఆ డబ్బు ఎలా వచ్చిందన్న దానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీంకోర్టు జరిపిన విచారణ నివేదికను శనివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత బహిర్గతం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించిన తర్వాత అగ్నిమాపక సిబ్బంది చేపట్టిన సహాయక చర్యలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను కూడా ఆ నివేదికతో పాటే విడుదల చేశారు. స్టోర్‌రూములోకి బయటి వ్యక్తులు ప్రవేశించినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ సూచనప్రాయంగా చెప్పారు. దీనిని బట్టి జస్టిస్ వర్మకు సంబంధించిన వారే ఆ గదిలోకి వెళ్లారని అర్థమవుతోంది. జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు, నివేదిక నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. అసలు ఆ నగదు ఎక్కడిది, జస్టిస్ వర్మ సిబ్బందికి కానీ లేదా ఇతరులకు కానీ ఈ వ్యవహారంలో ఏమైనా ప్రమేయం ఉన్నదా అనే విషయాలపై ఈ కమిటీ దర్యాప్తు జరుపుతుంది. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ న్యాయపరమైన విధులు నిర్వర్తించవద్దని జస్టిస్ వర్మకు ఆదేశాలు జారీ చేశారు.

### జవాబు లేని ప్రశ్నలెన్నో

ఈ నెల 14వ తేదీ రాత్రి జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. వారం రోజుల తర్వాత కానీ ఆ ఘటన వెలుగులోకి రాలేదు. ఈ మధ్యకాలంలో ఏం జరిగిందన్న దానిపై అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వీటికి నేటివరకూ సంతృప్తికరమైన సమాధానం లభించలేదు. జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమాచారాన్ని ఆయన ప్రైవేటు కార్యదర్శి ఆ రోజు రాత్రి 11.43 గంటలకు అధికారులకు చేరవేశారు. రెండు అగ్నిమాపక శకటాలు అక్కడికి చేరుకున్నాయి. నివాస ప్రాంగణం సరిహద్దు గోడకు ఆనుకొని ఉన్న ఔట్‌హౌస్‌లో ప్రమాదం జరిగిందని సిబ్బంది గుర్తించారు. మంటలను వెంటనే అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. మంటలను అదుపు చేసిన తర్వాత సగం కాలిపోయిన నాలుగైదు గోనె సంచులు కన్పించాయి. వాటిలో కరెన్సీ నోట్లు ఉన్నాయి.

ఆ రోజు జస్టిస్ వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. ఆయన తల్లి, కుమార్తె, సిబ్బంది మాత్రమే ఇంట్లో ఉన్నారు. ఆ మర్నాడు%ొ% అంటే 15వ తేదీ కొన్ని శిథిలాలను, సగం కాలిన వస్తువులను గది నుండి తొలగించారు. సాయంత్రం నాలుగు గంటలకు జస్టిస్ వర్మ దంపతులు ఢిల్లీ చేరుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా లక్నోలో ఉన్న ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉపాధ్యాయకు తెలియజేశారు. ఆయన ఆ సమాచారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నాకు తెలిపారు. ఆ రాత్రి 9.10 గంటలకు ఢిల్లీ ప్రధాన న్యాయమూర్తి రిజిస్ట్రార్ %-% కార్యదర్శి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఆయన ఆ గదిని సుమారు పది నిమిషాల పాటు పరిశీలించారు. ఇంట్లో పనికిరాని వస్తువులను ఆ గదిలో పడేస్తామని, దానికి తాళం ఉండదని, ఎవరైనా అందులోకి వెళ్లవచ్చునని జస్టిస్ వర్మ ప్రైవేటు కార్యదర్శి ఆయనకు చెప్పారు.

16వ తేదీ సాయంత్రం ఢిల్లీ సిజె ఉపాధ్యాయ లక్నో నుండి నగరానికి చేరుకొని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నా నివాసానికి వెళ్లారు. సంఘటనా స్థలాన్ని సందర్శించిన సిజె ఉపాధ్యాయ రిజిస్ట్రార్ %-% కార్యదర్శి ఓ నివేదికను అందజేశారు. సగం కాలిన వస్తువులు అక్కడ పడి ఉన్నాయని, పూర్తిగా తగలబడిపోయిన వస్తువులు, వాటి తాలూకు శిథిలాలు నేలపై ఉన్నాయని తెలిపారు. శిథిలాలను, సగం కాలిన వస్తువులను గది నుండి తొలగించారని జస్టిస్ వర్మ నివాసం వద్ద విధులు నిర్వహిస్తున్న గార్డు పోలీసులకు చెప్పారు. 17వ తేదీన సిజె ఉపాధ్యాయ జస్టిస్ వర్మను కలిశారు. స్టోర్‌రూములో లభించిన నగదుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆయనకు చూపించారు. ఇదంతా ఓ కుట్ర అని జస్టిస్ వర్మ అనుమానాలు వ్యక్తం చేశారు. 20వ తేదీన ప్రమాదానికి సంబంధించిన మూడు ఫొటోలు, ఒక వీడియో, రెండు సందేశాలను సిజె ఉపాధ్యాయ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపారు.

జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు తిప్పి పంపాలన్న ప్రతిపాదన గురించి సిజెఐ సంజీవ్ ఖన్నా హైకోర్టు సిజె ఉపాధ్యాయకు తెలియజేశారు. ఇందుకు జస్టిస్ ఉపాధ్యాయ అంగీకారం తెలిపారు. ఈ ఘటనపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉన్నదని పేర్కొంటూ ఈ నెల 21న ఉపాధ్యాయ ఓ నివేదికను అందజేశారు. ఈ వ్యవహారంపై జస్టిస్ వర్మ స్పందన ఏమిటో తెలుసుకోవాలని ఉపాధ్యాయను సిజెఐ ఖన్నా కోరారు. గదిలో అంత సొమ్ము ఎక్కడిది, అది ఎవరి నుండి వచ్చింది, కాలిపోయిన నగదును 15వ తేదీ ఉదయం గది నుండి తొలగించింది ఎవరు అనే దానిపై వివరణ కోరాలని కూడా అడిగారు. గత ఆరు నెలలుగా జస్టిస్ వర్మ ఉపయోగించిన వేరే ఫోన్ నెంబర్ల నుండి చేసిన కాల్స్ వివరాల కోసం మొబైల్ సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించాలని కూడా ఆదేశించారు. జస్టిస్ వర్మ నివాసంలో పనిచేస్తున్న అధికారిక సిబ్బంది, వ్యక్తిగత భద్రతాధికారులు, సెక్యూరిటీ గార్డుల వివరాలు కూడా ఆయన కోరారు. మొబైల్ ఫోన్లను పారేయవద్దని, అందులోని సంభాషణలను తొలగించడం కానీ లేదా మార్చడం కానీ చేయవద్దని జస్టిస్ వర్మకు సూచించాలని చెప్పారు.

### ఆ నగదుతో నాకు సంబంధం లేదు : జస్టిస్ వర్మ

దీనిపై జస్టిస్ యశ్వంత్ వర్మ శనివారం స్పందించారు. తాను కానీ, కుటుంబ సభ్యులు కానీ స్టోర్‌రూములో నగదు ఉంచలేదని, ఆ నగదతుతో తనకు సంబంధం లేదని తెలిపారు. కాలిపోయిన నగదును ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. తన కుటుంబ సభ్యులు ఎన్నడూ డబ్బు ఉన్న గోనె సంచులు చూడలేదని కూడా తెలిపారు. తనను ఇరికించి, అప్రతిష్టపాలు చేయడానికి చేసిన కుట్రగా స్పష్టంగా కనిపిస్తోందని, ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. తనపై ఆరోపణలు ప్రసారం చేసేముందు మీడియా కొంత విచారణ చేపట్టి ఉండాల్సిందని వివరించారు. సిజెఐ తనను అడిగిన సమాచారాన్ని (సిబ్బంది వివరాలు, కాల్స్ సమాచారం) ఢిల్లీ హైకోర్టు సిజె డికె ఉపాధ్యాయకు అందజేశారు. ఆ వివరాలు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పోస్టయ్యాయి.

### త్రిసభ్య కమిటీ నియామకం

జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలను విచారించేందుకు పంజాబ్-హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జిఎస్ సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి అను శివరామన్‌తో కూడిన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సిజెఐ ఖన్నా ఓ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ మొత్తం వ్యవహారంలో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. అసలు స్టోర్‌రూములోకి ఆ నగదు ఎలా చేరింది, దానిని ఎవరు ఇచ్చారు, కాలిపోయిన నగదు కట్టలను గది నుండి ఎవరు తొలగించారు, ఈ ఉదంతం వెనుక ఏమైనా కుట్ర ఉన్నదా అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.



# అమెరికాలో కాల్పులు

## భారత్‌కు చెందిన తండ్రీ కూతురు మృతి

వర్జీనియా : అమెరికాలోని వర్జీనియాలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో భారత్‌కు చెందిన తండ్రీ, కూతురు చనిపోయారు. వీరిని గుజరాత్‌కు చెందిన ప్రదీప్ పటేల్, ఉర్మిగా గుర్తించారు. ఈ క్రమంలో కాల్పులు జరిపిన నిందితుడు ఫ్రేజర్ దేవన్ వార్టన్ (44)ను అదుపులోకి తీసుకున్నట్టు వర్జీనియా పోలీసులు తెలిపారు. ప్రదీప్ పటేల్, ఆయన కూతురు ఉర్మి.. గురువారం వర్జీనియాలోని అకోమాక్ కౌంటీలో డిపార్ట్‌మెంటల్ స్టోర్‌కి వెళ్లారు. వారు స్టోర్‌లో ఉన్న సమయంలో నిందితుడు ఫ్రేజర్ దేవన్ వార్టన్ అక్కడికి వెళ్లాడు. తనకు మందు కావాలని అడగడంతో స్టోర్ సిబ్బందికి, అతడికి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం, స్టోర్‌లో ఉన్న వర్కర్లపై నిందితుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ప్రదీప్ కుమార్ ఘటనా స్థలంలోనే మరణించగా, ఉర్మి తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్టు వైద్యులు తెలిపారు. అనంతరం, కాల్పులు జరిపిన ఫ్రేజర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఇజ్రాయిల్ వైమానిక దాడిలో

# హమాస్ రాజకీయ నేత మృతి



గాజా: దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఇజ్రాయిల్ వైమానిక దాడిలో హమాస్ రాజకీయ నాయకుడు సలాహ్ అల్-బర్దవీల్ మరణించారని హమాస్ మరియు పాలస్తీనా మీడియా ఆదివారం తెల్లవారుజామున నివేదించాయి. వైమానిక దాడిలో ఆ గ్రూపు రాజకీయ కార్యాలయంలో సభ్యులుగా ఉన్న బర్దవీల్ మరణించారని, అతని భార్య కూడా మరణించారని హమాస్ అనుకూల మీడియా తెలిపింది. ఇజ్రాయిల్ మంగళవారం గాజాపై గణనీయమైన దాడులను తిరిగి ప్రారంభించింది.

# తాత్కాలిక వలసదారులపై ట్రంప్ కొరడా..

## 5 లక్షల మందికి హోదా రద్దు

మియామీ: అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారుల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా దేశవ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల మందికిపైగా తాత్కాలిక వలసదారులకు తాత్కాలిక తాత్కాలిక నివాసహోదాను రద్దు చేస్తున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ సంచలన ప్రకటన చేసింది. క్యూబా, హైతీ, నికరాగ్వా, వెనెజువెలా దేశాలకు చెందిన లక్షలాది మంది వలసదారులకు చట్టపరమైన రక్షణను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. నెల రోజల్లో వారిని దేశం నుంచి బహిష్కరించనున్నట్లు తెలిపింది. 2022 అక్టోబరు తర్వాత ఆ నాలుగు దేశాల నుంచి అమెరికాకు వలస వచ్చిన దాదాపు 5,32,000 మందికి ఈ ఉత్తర్వులు వర్తించనున్నాయి.మానవత పెరోల్ కార్యక్రమం కింద అమెరికాకు వచ్చిన వారిపై ఈ కొత్త విధానం ప్రభావం చూపనుంది. వీరంతా ఇతరుల ఆర్థిక సహకారంతో అమెరికాకు వచ్చారని, రెండేళ్ల పాటు యుఎస్‌లో నివసించడానికి, పని చేయడానికి తాత్కాలిక అనుమతులు పొందారని హోమ్‌లాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ వెల్లడించారు. వీరు ఏప్రిల్ 24న లేదా ఫెడరల్ రిజిస్టర్‌లో నోటీసులు ప్రచురించిన 30 రోజుల తర్వాత అగ్రరాజ్యంలో ఉండేందుకు లభించిన లీగల్ స్టేటస్‌ను కోల్పోనున్నారని తెలిపారు. మానవతా పెరోల్ అనేది అమెరికాలో సుదీర్ఘకాలంగా ఉన్న వెసులుబాటు. యుద్ధం లేదా రాజకీయ అస్థిరత ఉన్న దేశాల ప్రజలు అమెరికాకు వచ్చి తాత్కాలికంగా నివాసం ఉండేందుకు వీలుగా అధ్యక్షుడు ఈ లీగల్ స్టేటస్‌ను కల్పిస్తారు. గతేడాది అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ దీని గురించి పలుమార్లు ప్రస్తావించారు. అక్రమ వలసదారులను బహిష్కరించడంతో పాటు కొందరు వలసదారులకు ఉన్న చట్టబద్ధమైన మార్గాలను కూడా ముగిస్తామని అప్పట్లో తెలిపారు. అంతక్రితం ఉన్న నిబంధనల ప్రకారం.. ఇలా మానవతా పెరోల్ కింద అమెరికాకు వచ్చే వారు రెండేళ్ల పాటు చట్టబద్ధంగా దేశంలో ఉపాధి పొందొచ్చు. ఆ గడువు ముగిసిన తర్వాత మరింత ఎక్కువ కాలం ఉండేందుకు వీలుగా శరణార్థిగా లేదా వీసా కోసం దరఖాస్తు చేసుకునే సౌలభ్యం ఉండేది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దరఖాస్తుల ప్రక్రియను నిలిపివేశారు. దీన్ని సవాల్ చేస్తూ పలు ఫెడరల్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి.



# ఉప్పల్‌లో పరుగుల వరద

**సన్‌రైజర్స్ 286 పరుగుల భారీస్కోరు - అజేయ సెంచరీతో చెలరేగిన ఇషాన్ కిషన్**
**దంచికొట్టిన ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ - రాజస్థాన్ రాయల్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ సూపర్ విక్టరీ**



ఉప్పల్‌లో పరుగుల వరదపారింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లతో రాజస్థాన్ రాయల్స్ బౌలర్లపై పిడుగుల్లా విరుచుకుపడ్డారు. బౌండరీలే లక్ష్యం, బాదటమే మార్గం అన్నట్టు ఇషాన్ కిషన్ (106 నాటౌట్), ట్రావిశ్ హెడ్ (67) చెలరేగారు. ఐపిఎల్ సీజన్ మారింది. సన్‌రైజర్స్ శిబిరంలో ఆటగాళ్లు సైతం మారారు. కానీ ఆరెంజ్ ఆర్మీ ఊచకోత ఏమాత్రమూ మారలేదు. తొలి బంతి నుంచి ఆఖరు బంతి వరకూ దంచికొట్టిన సన్‌రైజర్స్ బ్యాటర్లు ఉప్పల్‌లో పరుగుల సునామీ సృష్టించారు. సన్‌రైజర్స్ తొలుత 286 పరుగుల భారీ స్కోరు చేయగా%ౌ% ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 242 పరుగులు చేసినా.. హైదరాబాద్ 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

హైదరాబాద్ : ఉప్పల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో గెలుపొందింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు ఇషాన్ కిషన్ (106 నాటౌట్, 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లు) సెంచరీతో, ట్రావిశ్ హెడ్ (67, 31 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో విశ్వరూపం చూపించారు. నితీశ్ కుమార్ రెడ్డి (30, 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), హెన్రిచ్ క్లాసెన్ (34, 14 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అదరగొట్టారు. రికార్డు స్కోరు ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 242 పరుగులే చేసింది. ధ్రువ్ జురెల్ (70, 35 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), సంజు శాంసన్ (66, 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో మెరువగా.. హెట్‌మయర్ (42, 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు), శుభమ్ దూబె (34 నాటౌట్, 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) ధనాధన్ షో చేశారు. సెంచరీ హీరో ఇషాన్ కిషన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

పవర్‌ఫుల్ షో : ఓపెనర్లు అభిషేక్ శర్మ (24, 11 బంతుల్లో 5 ఫోర్లు), ట్రావిశ్ హెడ్ (67) సీజన్ తొలి మ్యాచ్‌లోనే తమదైన బాదుడు చూపించారు. ట్రావిషేక్ జోడీ19 బంతుల్లోనే 45 పరుగులు పిండుకుంది. పేసర్ ఫరూకీపై విరుచుకుపడిన అభిషేక్ ఐదు బౌండరీలతో దండెత్తాడు. స్పిన్నర్ తీక్షణ మాయకు అభిషేక్ నిష్క్రమించినా.. పవర్ షో ఆగలేదు. ఇషాన్ కిషన్ (106 నాటౌట్)తో కలిసి హెడ్ ఊచకోత కొనసాగించాడు. తీక్షణపై నాలుగు ఫోర్లు బాదిన హెడ్.. ఏ బౌలర్‌ను వదిలిపెట్టలేదు. ఆరు సిక్సర్లు కొట్టిన హెడ్.. కౌవ్ కార్నర్, లాంగ్ ఆన్, బ్యాక్‌వర్డ్ పాయింట్ సహా ఆరు భిన్న కోణాల్లో బంతిని ఫెన్సింగ్ దాటించాడు. 23 బంతుల్లోనే 50 పరుగులు చేసిన హైదరాబాద్%ౌ% 42 బంతుల్లో 100 మార్క్ చేరింది. ట్రావిశ్ హెడ్ ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 21 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో పవర్‌ప్లేలో (6 ఓవర్లు) సన్‌రైజర్స్ 94/1 పరుగులు చేసింది. ఐపిఎల్ చరిత్రలో ఇది ఐదో అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరు.

14 పరుగుల దూరంలో..! : గత సీజన్ తరహాలోనే తొలి మ్యాచ్‌ను సన్‌రైజర్స్ దూకుడుగా మొదలెట్టింది. ఐపిఎల్‌లో అత్యధిక స్కోరు రికార్డులు నిలకడగా బద్దలుకొడుతూనే ఉంది. 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగులు చేసి.. 300 మార్క్‌కు 14 పరుగుల దూరంలో నిలిచిపోయింది.

రాయల్స్ పోరాడినా.. : రికార్డు 287 పరుగుల ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ పోరాడినా ఫలితం దక్కలేదు.సన్‌రైజర్స్ పేసర్ సిమర్‌జిత్ సింగ్ ఆరంభంలోనే రెండు వికెట్లు పడగొట్టాడు. యశస్వి జైస్వాల్ (1), రియాన్ పరాగ్ (4)లను సాగనంపాడు. నితీశ్ రానా (11)ను మహ్మద్ షమి డకౌట్‌కు చేర్చాడు. పవర్‌ప్లేలో మూడు వికెట్లు కోల్పోయిన రాయల్స్ ఛేదనలో గాడి వదిలేసినట్టే కనిపించింది. కానీ ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన సంజు శాంసన్ (66) ఉప్పల్‌లో రికార్డు కొనసాగించాడు. 37 బంతుల్లోనే 4 ఫోర్లు, 7 సిక్సర్లతో 66 పరుగులు పిండుకున్నాడు. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (70)తో కలిసి కీలక భాగస్వామ్యం నిర్మించాడు. 60 బంతుల్లోనే ఈ జోడీ 111 పరుగులు సాధించింది. కానీ సాధించాల్సిన రన్‌రేట్ భారీగా పెరగటంతో బ్యాటర్లపై ఒత్తిడి పడింది. ఆఖర్లో షిమ్రోన్ హెట్‌మయర్ (42), శుభమ్ దూబె (34 నాటౌట్) ధనాధన్ దంచికొట్టారు. 34 బంతుల్లోనే 80 పరుగులు కొట్టారు. రాయల్స్ ఓటమి వ్యత్యాసం తగ్గించగలిగారు. 20 ఓవర్లలో 6 వికెట్లకు రాయల్స్ 242 పరుగులు చేసింది. 44 పరుగుల తేడాతో హైదరాబాద్ ఘన విజయం సాధించింది. సన్‌రైజర్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ (2/34), సిమర్‌జిత్ సింగ్ (2/46), జంపా (1/48), షమి (1/33) రాణించారు.

**స్కోరు వివరాలు :**

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్ : అభిషేక్ శర్మ (సి) జైస్వాల్ (బి) తీక్షణ 24, ట్రావిశ్ హెడ్ (సి) హెట్‌మయర్ (బి) దేశ్‌పాండే 67, ఇషాన్ కిషన్ నాటౌట్ 106, నితీశ్ కుమార్ (సి) జైస్వాల్ (బి) తీక్షణ 30, హెన్రిచ్ క్లాసెన్ (సి) పరాగ్ (బి) సందీప్ 34, అనికెత్ వర్మ (సి) ఆర్చర్ (బి) దేశ్‌పాండే 7, అభినవ్ మనోహర్ (సి) పరాగ్ (బి) దేశ్‌పాండే 0, పాట్ కమిన్స్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 18, మొత్తం : (20 ఓవర్లలో 6 వికెట్లకు) 286.

వికెట్ల పతనం : 1-45, 2-130, 3-202, 4-258, 5-279, 6-279.

బౌలింగ్ : ఫరూకీ 3-0-49-0, మహీశ్ తీక్షణ 4-0-52-2, జోఫ్రా ఆర్చర్ 4-0-76-0, సందీప్ శర్మ 4-0-51-1, నితీశ్ రానా 1-0-9-0, తుషార్ దేశ్‌పాండే 4-0-44-3.

రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (సి) మనోహర్ (బి) సిమర్‌జిత్ సింగ్ 1, సంజు శాంసన్ (సి) క్లాసెన్ (బి) హర్షల్ 66, రియాన్ పరాగ్ (సి) కమిన్స్ (బి) సిమర్‌జిత్ సింగ్ 4, నితీశ్ రానా (సి) కమిన్స్ (బి) షమి 11, జురెల్ (సి) ఇషాన్ (బి) జంపా 70, షిమ్రోన్ హెట్‌మయర్ (సి) మనోహర్ (బి) హర్షల్ 42, శుభమ్ దూబె నాటౌట్ 34, జోఫ్రా ఆర్చర్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 13, మొత్తం : (20 ఓవర్లలో 6 వికెట్లకు) 242.

వికెట్ల పతనం : 1-20, 2-24, 3-50, 4-161, 5-161, 6-241.

బౌలింగ్ : మహ్మద్ షమి 3-0-33-1, సిమర్‌జిత్ సింగ్ 3-0-46-2, పాట్ కమిన్స్ 4-0-60-0, అభిషేక్ శర్మ 2-0-17-0, ఆడం జంపా 4-0-48-1, హర్షల్ పటేల్ 4-0-34-2.

# అప్పుడే మ్యాచ్ చేజారింది.. మంచు కూడా వారికి కలిసొచ్చింది: రహానే

**ఆర్సీబీ : ఆర్సీబీతో జరిగిన సీజన్ ఓపెనర్‌లో డిఫెండింగ్ ఛాంపియన? కేకేఆర్ ఓటమి చవి చూసింది. సొంత మైదానంలో (ఈడెన్ గార్డెన్స్) జరిగిన మ్యాచ్ అయినా కేకేఆర్‌కు పరాభవం తప్పలేదు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్.. నరైన్ (26 బంతుల్లో 44బీ 5 ఫోర్లు, 3 సిక్సర్లు), రహానే (31 బంతుల్లో 56బీ 6 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో భారీ స్కోర్ చేసేలా కనిపించింది.**



అయితే 10 ఓవర్ తర్వాత సీన్ ఒక్కసారిగా మారిపోయింది. మూడు బంతుల వ్యవధిలో నరైన్, రహానే ఔటయ్యారు. దీంతో పరుగులు రావడం చాలా కష్టమైంది. ఈ దశలో ఆర్సీబీ స్పిన్నర్లు రెచ్చిపోయారు. పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు క్రమం తప్పకుండా వికెట్లు తీశారు. ఫలితంగా 200 దాటుతుందనుకున్న కేకేఆర్ స్కోర్ 174 పరుగులకే పరిమితమైంది. ఛేదనలో ఆర్సీబీకి ఫిల్ సాల్ట్ (31 బంతుల్లో 56బీ 9 ఫోర్లు, 2 సిక్సర్లు), విరాట్ కోహ్లి (36 బంతుల్లో 59 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు ఆరంభాన్నందించారు. వీరిద్దరూ పవర్ ప్లేలో 80 పరుగులు చేసి కేకేఆర్ చేతిలో నుంచి మ్యాచ్‌ను అప్పుడే లాగేసుకున్నారు. సాల్ట్, కోహ్లితో పాటు పాటిదార్ (16 బంతుల్లో 34బీ 5 ఫోర్లు, సిక్స్) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో ఆర్సీబీ మరో 22 బంతులు మిగిలుండగానే విజయతీరాలకు చేరింది. ఆర్సీబీ గెలుపులో బౌలర్లు ప్రధాన పాత్ర పోషించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ కృనాల్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 29 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

హాజిల్‌వుడ్ సామర్థ్యం మేరకు రాణించి 4 ఓవర్లలో 22 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. యశ్ దయాల్ (3-0-25-1) పర్వాలేదనిపించాడు. సుయాశ్ శర్మ, రసిక్ సలామ్ తలో వికెట్ తీసినా ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు ఓటమి అనంతరం కేకేఆర్ కెప్టెన్ రహానే ఇలా అన్నాడు. 13వ ఓవర్ వరకు మంచి స్కోర్ సాధిస్తామని అనుకున్నాను. కానీ ఆ దశలో వికెట్లు కోల్పోవడంతో తామనుకున్నది జరగలేదు. వరుస క్రమాల్లో వికెట్లు కోల్పోవడం? తమ జోరుకు అడ్డుకట్ట వేసింది. నా తర్వాత (ఇన్నింగ్స్‌లో) వచ్చిన బ్యాటర్లు వారి శక్తి మేరకు ప్రయత్నించినప్పటికీ వర్కౌట్ కాలేదు. నేను, వెంకీ (అయ్యర్) బ్యాటింగ్ చేస్తున్నప్పుడు 200-210 పరుగులు సాధించవచ్చని చర్చించుకున్నాం. కానీ వరుస వికెట్లు తమ జోరును నీరుగార్చాయి. పవర్ ప్లేలో సాల్ట్, కోహ్లి అద్భుతంగా ఆడారు. అప్పుడే మ్యాచ్ మా నుంచి చేజారింది. మంచు కూడా వారి గెలుపుకు సహకరించింది. 200 పైబడిన స్కోర్ చేసుంటే పరిస్థితి వేరేలా ఉండేది. ఓవరాల్‌గా క్రెడిట్ ఆర్సీబీ ఆటగాళ్లకు దక్కుతుంది. కీలక దశలో తమను కట్టడి చేయడంతో పాటు పవర్ ప్లేలో వారి బ్యాటింగ్

# అతడి కోసం బ్యాటింగ్ ఆర్డర్ మారతా: సూర్యకుమార్ యాదవ్



**చెన్నై : ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ మొదటి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతోంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో చెపాక్ వేదికగా తలపడనుంది. ఈ మ్యాచ్‌కు సూర్యకుమార్ యాదవ్ సారథిగా వ్యవహరించనున్నాడు. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో సూర్య బ్యాటర్‌గా ఇబ్బంది పడ్డాడు. పరుగులు చేయలేకపోయాడు. ఈ అంశంపై విలేకర్ల నుంచి వచ్చిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు. తన ఫామ్‌పై ఎలాంటి ఆందోళన లేదని స్పష్టం చేశాడు. తిలక్ వర్మ కోసం తన బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని వెల్లడించాడు.**

"ఐపీఎల్ బాగుంటుంది. నా ఫామ్ బాగుంది. టాప్ ఆర్డర్‌లో పరుగులు చేయడం ఎప్పుడూ కీలకమే. ఇంపాక్ట్ చూపిస్తేనే తర్వాత వచ్చే బ్యాటర్లకు తేలికవుతుంది. ఈ విషయంలో తిలక్ వర్మ అద్భుతంగా వర్కౌట్ చేశాడు. అందుకోసం తీవ్రంగా కష్టపడుతున్నాడు. ఒకవేళ అతడు మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే.. నేను నాలుగో ప్లేస్ బాధ్యత తీసుకొనేందుకు సిద్ధం. నా వరకైతే బ్యాటింగ్ ఆర్డర్ సమస్యే కాదు. నేనెప్పుడూ ఒకేలా ఆడేందుకు ప్రయత్నిస్తా. ఏ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోవాలనేది నా ఆలోచన. జట్టులోని ప్రతి ఒక్కరూ ఏ స్థానంలోనైనా ఇమిడిపోతారు. నేను మూడులో ఆడితే.. తిలక్ ఐదులో ఆడిన సందర్భాలూ ఉన్నాయి. నేను ప్రాసెస్‌ను ఫాలో అవుతా. పరుగులు వాటంతటవే వస్తాయని నమ్ముతా" అని సూర్య వెల్లడించాడు.

### చెన్నైతో ఆడటంపై..

చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆడటంపైనా.. ధోనీ ని ఎలా కంట్రోల్ చేస్తారనే అంశంపై సూర్యకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తొలుత విలేకర్లు అడిగిన ప్రశ్న అతడికి అర్థం కాలేదు. "ఎవరిని కంట్రోల్ చేయాలి? అంపైర్లనా?" అని అడిగాడు. 'కాదు. ధోనీని ఎలా అడ్డుకుంటారు?' అని మళ్లీ వివరించగా.. సూర్య స్పందిస్తూ.. "ఇన్నేళ్లలో ఎవరైనా ధోనీని కంట్రోల్ చేయడం చూశామా?" అని వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత మాట్లాడుతూ.. "చెన్నై జట్టుతో ఆడటం ఎప్పుడూ సవాలే. ధోనీ ఆటను చూసేందుకు మేం కూడా ఆసక్తిగా ఉన్నాం. డ్రెస్సింగ్ రూమ్ ఆవల అతడితో మాట్లాడటం ఎప్పుడూ ప్రత్యేకమే. ఎన్నో విషయాలను అతడి నుంచి నేర్చుకోవచ్చు. ఎప్పుడు అవకాశం వచ్చినా సంభాషిస్తాం. ధోనీ ఆట కూడా ఛాలెంజింగ్‌గానే ఉంటుంది" అని

# కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్‌లో వివాదాస్పద ఘటన



**ఈడెన్ గార్డెన్స్ : ఐపీఎల్ 2025 సీజన్ ఘనంగా ప్రారంభమైంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా నిన్న (మార్చి 22) జరిగిన ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్‌ను ఆర్సీబీ చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించి, సీజన్‌ను విజయంతో ప్రారంభించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ఆర్సీబీ ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది.**

వెటరన్లు సునీల్ నరైన్ (26 బంతుల్లో 44బీ 5 ఫోర్లు, 3 సిక్సర్లు), అజింక్య రహానే (31 బంతుల్లో 56బీ 6 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడి కేకేఆర్‌కు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. వీరు మినహా కేకేఆర్ ఇన్నింగ్స్‌లో ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. యువ ఆటగాడు అంగ్‌క్రిష్ రఘువంశీ 30 పరుగులు చేసినా నిదానంగా ఆడాడు. డికాక్ 4, వెంకటేశ్ అయ్యర్ 6, రింకూ సింగ్ 12, రసెల్ 4 పరుగులకు ఔటయ్యారు.

ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 29 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. హాజిల్‌వుడ్ సామర్థ్యం మేరకు రాణించి 4 ఓవర్లలో 22 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. యశ్ దయాల్ (3-0-25-1) పర్వాలేదనిపించాడు. సుయాశ్ శర్మ, రసిక్ సలామ్ తలో వికెట్ తీసినా ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు.

అనంతరం ఓ మోస్తరు లక్ష్య ఛేదనకు దిగిన ఆర్సీబీకి నయా ఓపెనింగ్ జోడి ఫిల్ సాల్ట్ (31 బంతుల్లో 56బీ 9 ఫోర్లు, 2 సిక్సర్లు), విరాట్ కోహ్లి (36 బంతుల్లో 59 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు ఆరంభాన్ని అందించింది. వీరిద్దరు పవర్ ప్లేలో (తొలి 6 ఓవర్లలో) చెలరేగి పోయి 80 పరుగులు సాధించారు. మంచి పునాది పడటంతో ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ సునాయాసంగా విజయం సాధించింది. సాల్ట్ ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్ (10 బంతుల్లో 10) నిరాశపర్చినా ఆతర్వాత వచ్చిన రజత్ పాటిదార్ (16 బంతుల్లో 34బీ 5 ఫోర్లు, సిక్స్) ఆర్సీబీని వేగంగా గెలుపుతీరాలకు చేర్చాడు. ఆఖర్లో లివింగ్‌స్టోన్ (5 బంతుల్లో 15 నాటౌట్‌బీ 2 ఫోర్లు, సిక్స్) మెరుపు ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను లాంఛనంగా ముగించాడు. కేకేఆర్ బౌలర్లలో వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో సునీల్ నరైన్ (4-0-27-1) మినహా కేకేఆర్ బౌలర్లందరినీ ఆర్సీబీ బ్యాటర్లు ఉతికి ఆరేశారు. ఛేదనలో ఆర్సీబీకి డ్యూ ఫ్యాక్టర్ కలిసొచ్చింది. తొలి 10 ఓవర్లలోనే కేకేఆర్ విషయంలో జరగాల్సిన నష్టం జరిగిపోయింది.



## హీరోయిన్లపై వివక్ష గురించి

# పూజా హెగ్డే సంచలన వ్యాఖ్యలు

**హీరోయిన్లు వివక్షకు గురవుతున్నారన్న పూజా హెగ్డే**

**తమ కారావాన్లు సెట్ కి దూరంగా ఉంటాయని వెల్లడి**

**కొన్నిసార్లు పోస్టర్లలో హీరోయిన్ల పేరు కూడా ఉండదని విమర్శ**

సినీ పరిశ్రమలో హీరోల డామినేషన్ ఉంటుందనే సంగతి అందరికీ తెలిసిందే. కథ, హీరోయిన్ ఎవరుండాలి ఇలా అన్నీ కూడా హీరోలు చెప్పినట్టుగానే జరిగిపోతుంటాయి. ఇదే సమయంలో హీరోయిన్లపై వివక్ష ఉంటుందనే విషయం కూడా విదితమే. ఇదే అంశంపై ఇప్పటికే ఎంతో మంది స్టార్ హీరోయిన్లు విమర్శలు గుప్పించారు. తాజాగా బుట్టబొమ్మ పూజా హెగ్డే కూడా ఇదే అంశంపై స్పందించింది. హీరోయిన్లు వివక్షకు గురవుతున్నారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేసింది. షూటింగ్ స్పాట్ లో హీరోల కారావాన్లు సెట్ కు దగ్గరగా ఉంటాయని... హీరోయిన్లవి మాత్రం ఎక్కడో దూరంగా ఉంటాయని పూజ చెప్పింది. తాము పొడవైన, బరువైన కాస్ట్యూమ్స్ ధరించి నడుచుకుంటూ రావాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేసింది. హీరోయిన్లు పలు రకాలుగా వివక్షకు గురవుతుంటారని చెప్పింది. కొన్నిసార్లు పోస్టర్లలో హీరోయిన్ల పేరు కూడా ఉండదని తెలిపింది. ఇన్నేళ్లుగా తాను ఇండస్ట్రీలో ఉన్నప్పటికీ... తనను తాను సెకండ్ గ్రేడ్ వ్యక్తిగానే భావిస్తానని చెప్పింది. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం పూజా హెగ్డే బాలీవుడ్, కోలీవుడ్ సినిమాలలో నటిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో అరడజను సినిమాలు ఉన్నాయి. వీటిలో రజనీకాంత్, విజయ్, సూర్య, షాహిద్ కపూర్ సినిమాలు కూడా ఉన్నాయి.




## రాబిన్‌హుడ్’ ట్రైలర్ విడుదల

డైరెక్టర్ వెంకీ కుడుముల దర్శకత్వంలో హీరో నితిన్ నటించిన చిత్రం ‘రాబిన్‌హుడ్’. శ్రీలీల హీరోయిన్. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో అతిథి పాత్రలో కనిపించనున్నారు. ఈ నెల 28న సినిమా బాక్సాఫీసు ముందుకు రానున్న సందర్భంగా.. ట్రైలర్‌ను చిత్ర బృందం ఆదివారం విడుదల చేసింది.





## ‘రాబిన్ హుడ్’ ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం

# విచ్చేసిన డేవిడ్ వార్నర్..

## గ్రాండ్‌గా వెల్‌కం చెప్పిన మేకర్స్!

**నితిన్, వెంకీ కుడుముల కాంబోలో ‘రాబిన్ హుడ్’**

**ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు రానున్న మూవీ**

**ఈరోజు హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్**

**ఈ మెగా ఈవెంట్‌కు ప్రత్యేక అతిథిగా డేవిడ్ వార్నర్**

**దీనికోసం ఆస్ట్రేలియా నుంచి హైదరాబాద్‌కు విచ్చేసిన మాజీ క్రికెటర్**

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్, ప్రముఖ దర్శకుడు వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం ‘రాబిన్ హుడ్’. నితిన్ సరసన కథానాయికగా యంగ్ బ్యూటీ శ్రీ లీల నటిస్తోంది. ఈ నెల 28న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో చిత్రబృందం ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈరోజు హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తోంది. ఇదే ఈవెంట్‌లో మూవీ ట్రైలర్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ మెగా ఈవెంట్‌కు ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథిగా హాజరు కానున్నారు. దీనికోసం ఆయన ఆస్ట్రేలియా నుంచి హైదరాబాద్‌కు విచ్చేశారు. దాంతో విమానాశ్రయంలో ఆయనకు అభిమానులతో కలిసి దర్శకుడు వెంకీ కుడుముల గ్రాండ్ వెల్‌కం చెప్పారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా షేర్ చేసింది. కాగా, ఈ చిత్రంలో వార్నర్ గెస్ట్ రోల్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆయనకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా మేకర్స్ విడుదల చేశారు. ఇక ఆయన ఐపీఎల్‌లో చాలా కాలం పాటు సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. దాంతో వార్నర్ తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. అప్పుడప్పుడు తెలుగు హీరోల పాటలకు డ్యాన్స్ చేస్తూ రీల్స్ కూడా చేశారు. అలాగే ప్రముఖ దర్శకుడు రాజమౌళితో కలిసి ఓ యాడ్‌లో కూడా వార్నర్ నటించిన విషయం తెలిసిందే.

## “సీఎం పెళ్లాం” సినిమా ప్రమోషనల్ సాంగ్ విడుదల



ఇంద్రజ, అజయ్ , జయసుధ , సుమన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా “సీఎం పెళ్లాం”. ఈ చిత్రాన్ని ఆర్.కే సినిమాస్ బ్యానర్ పై బొల్లా రామకృష్ణ నిర్మిస్తున్నారు. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో “సీఎం పెళ్లాం” సినిమా ప్రమోషనల్ సాంగ్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బొల్లా రామకృష్ణ మాట్లాడుతూ %-% రాజకీయ నేపథ్యంతో సాగే మంచి సందేశాత్మక చిత్రమిది. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి నాకు మిత్రులు. ఆయన ఇంట్రెస్టింగ్ స్టోరీ ఒకటి ఉంది అంటే విని ఇంప్రెస్ అయ్యాను. ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చాను. సీఎంగా అజయ్, ఆయన భార్య పాత్రలో ఇంద్రజ నటన ఆకట్టుకుంటుంది. ఈ రోజు మా మూవీ ప్రమోషనల్ సాంగ్ రిలీజ్ చేశాం. హైదరాబాద్ నగరం గురించి చేసిన ఈ పాట మీ అందరికీ నచ్చుతుంది. త్వరలోనే మా సీఎం పెళ్లాం సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. అన్నారు. నటుడు అజయ్ మాట్లాడుతూ %-% ఈ సాంగ్ చూశాక చాలా ఎమోషనల్ అయ్యాను. సీఎం పెళ్లాం చిత్రంలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. నేను సీఎంగా నటిస్తే , నా భార్య పాత్రలో ఇంద్రజ చేశారు. ఇంద్రజ గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. నేను సీఎంగా చేసినా సినిమా మొత్తం ఇంద్రజ గారే ఉంటారు. నటీనటులు ఎలా సమయపాలన పాటించాలో ఇంద్రజ గారిని చూసి నేర్చుకున్నాను. మా డైరెక్టర్ గడ్డం రమణా రెడ్డి గారు మూవీని పర్ఫెక్ట్ ప్లాన్ తో రూపొందించారు. ఈ సినిమాతో ఆయనకు మంచి పేరొస్తుంది. సీఎం పెళ్లాం సినిమా మీ అందరికీ నచ్చేలా ఉంటుందని చెప్పగలను. అన్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ %-% సీఎం పెళ్లాం సినిమా ఒక మంచి సోషల్ కాన్సెప్ట్ తో వస్తోంది. సీఎం పెళ్లాం బయటకు వస్తే ఎలా ఉంటుంది అనేది ఈసినిమాలో మా డైరెక్టర్ గారు చక్కగా చూపించారు. ఎంటర్ టైన్ మెంట్ ఇస్తూనే ఆలోచింపజేసే చిత్రమిది. ఈ చిత్రంలోని సీన్స్ కు మీరంతా కనెక్ట్ అవుతారు. మీ రియల్ లైఫ్ లో చూసినవి, విన్నవి, జరిగిన ఇన్సిడెంట్స్ మా సీఎం పెళ్లాం మూవీలో చూస్తారు. మాదొక చిన్న సినిమా. ఇటీవల కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ ను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ఆ నమ్మకంతోనే ఈ సినిమాను మీ ముందుకు త్వరలో తీసుకొస్తున్నాం. సీఎం పెళ్లాం చిత్రానికి విజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నా. అన్నారు. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి మాట్లాడుతూ %-% మా సీఎం పెళ్లాం సినిమా ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ రోజు రిలీజ్ చేసిన సాంగ్ హైదరాబాద్ నగరం నేపథ్యంగా రూపొందించాం. మన నగరం ఎలా ఉంది అని ఈ పాటలో చూపించాం. నేను అమెరికాలో ఉంటాను. కుండపోత వర్షం పడినా చుక్క నీరు నగరంలో నిలవదు. ఇక్కడ వర్షం వస్తే అంతే. నేను ఎవరినీ విమర్శించడం లేదు. నగరం బాగుండాలనే తపనతో చెబుతున్నా. ఒకే ఒక్కడు చిత్రంలో వన్ డే సీఎంను చూశాం. మా మూవీలో సీఎం పెళ్లాం బయటకు వస్తే ఎలా ఉంటుందో చూపిస్తున్నాం. సామాజిక నేపథ్యమున్న చిత్రమిది. మంచి మెసేజ్ ఉంటుంది. ఎంటర్ టైన్ మెంట్ ఉంటుంది. ఈ సినిమా ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుంది. త్వరలోనే మా మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. అన్నారు.




# ‘వృషకర్మ’ షూటింగ్‌లో నాగచైతన్య !

చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన ‘తండేల్’ బ్లాక్‌బస్టర్‌తో జోరుమీదున్న కథానాయకుడు నాగచైతన్య కొత్త సినిమా ‘ఎన్‌జి 24’ షఉటింగ్‌లో బిజీ అయిపోయారు. విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండుతో కలిసి ఈ ప్రాజెక్టును చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఈ సినిమా షఉటింగ్ కొనసాగుతోంది. కథానాయిక మీనాక్షిచౌదరి. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఈ ఏడాది ఆఖరులో ఈ సినిమా విడుదల చేయటానికి నిర్మాతలు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సినిమాకు ‘వృషకర్మ’ అనే టైటిల్‌తోపాటుగా మరికొన్ని పరిశీలనలో ఉన్నాయి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. త్వరలో ఈ సినిమా షఉటింగ్ అటవీ, కొండ ప్రాంతాల్లో జరగనుంది.




# ‘గోదారికే సోగ్గాన్నే’. గీతం విడుదల



విష్ణు మంచు ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలోని అవా మ్యూజిక్ బ్యానర్‌పై రియల్ లైఫ్ కపుల్ శివ బాలాజీ, మధుమిత సంయుక్తంగా నటించిన జానపద గీతం ‘గోదారికే సోగ్గాన్నే’. రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ పాటను విడుదల చేశారు. ఈ గీతం విడుదల సందర్భంగా శనివారం నాడు శివ బాలాజీ, మధుమిత మీడియాతో ముచ్చటించారు.

శివ బాలాజీ మాట్లాడుతూ... “ఈ పాటలో కంటెంట్ 8 నిమిషాలు ఉంటుంది. పాటలోనే కథ మొత్తం చెప్పాలి. ఈ కాన్సెప్ట్‌కి మ్యూజికల్ నేరేషన్ అని పేరు పెట్టాను. ముందుగా మేం నటిస్తామని అనుకోలేదు. ఈ కాన్సెప్ట్ నా వద్దకు వచ్చింది. ఆ తరువాత మధుమిత ప్రాజెక్ట్‌లోకి వచ్చింది. మేం ఇద్దరం సింగిల్ టేక్‌లో చేశాం. సెట్స్ మీద చాలా ఇంప్రోవైజ్ చేశాం. ఏ షాట్‌కి కూడా కష్టపడలేదు. ఈ పాటకు రెండు క్లైమాక్స్ ప్లాన్ చేశాం. పాట అద్భుతంగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది” అని అన్నారు.

మధుమిత మాట్లాడుతూ... “సోషల్ మీడియాలోని ఇన్ ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను మరింతగా బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్స్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో నా వద్దకు ఈ పాట వచ్చింది. కాన్సెప్ట్ నాకు చెప్పినప్పుడు చాలా నచ్చింది. జంటగా మమ్మల్ని అందరూ ప్రేమిస్తుంటారు. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఇలా పాటతో జంటగా అందరి ముందుకు రాబోతున్నాం. ఇందులో మాట్లాడిన గోదారి యాస కూడా అద్భుతంగా అనిపిస్తుంది. అందరినీ ఆకట్టుకునేలా ఈ పాట ఉంటుంది” అని వివరించారు. అవా ఎంటర్టైన్మెంట్ సీఈఓ చిదంబరం మాట్లాడుతూ... “మంచు మోహన్ బాబు గారు, విష్ణు గారు యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే క్రమంలో అవా మ్యూజిక్‌ను ప్రారంభించారు. మున్ముందు మరింత కంటెంట్ మా నుంచి రాబోతోంది. మాకు ఇంతలా సపోర్ట్ చేసిన విష్ణు గారికి థాంక్స్. మా పాటలో నటించిన శివ బాలాజీ గారికి, మధుమిత గారికి థాంక్స్” అని వెల్లడించారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339